


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 41, పేజీలు - 08

మంగళవారం, జులై 15, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## విభేదాలు వివాదాలుగా మారకూడదు

**- భారత్-చైనా సంబంధాలపై జైశంకర్ కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత్-చైనా సంబంధాలపై విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 అక్టోబర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో సమావేశమైన తర్వాత నుంచి ఇరుదేశాల మధ్య సంబంధాలు పుంజుకుంటున్నాయని అన్నారు. 2లో..

## పాకిస్థాన్ క్రికెట్‌లో సంక్షోభం

**- భారీ అవినీతి భాగోతం బట్టబయలు**



ఇస్లామాబాద్ (ప్రశ్న న్యూస్) పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)లో భారీ ఆర్థిక అవినీతి, అక్రమ నియామకాల భాగోతం బట్టబయలైంది. ఈ మేరకు ఆడిటర్ జనరల్ ఆఫ్ 2లో..

## భూమి పైకి శుభాంశు శుక్లా తిరుగు ప్రయాణం

**- వారం రోజుల పాటు క్వారంటైన్‌కు వ్యోమగాములు**



నాసా (ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి భారత వ్యోమగామి శు భాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా వారు గత నెల 2లో..

# గ్లాస్‌లో సోడా కాదు గోదావరి జలాలు

## రేషన్ కార్డుల పంపిణీ సభలో సీఎం రేవంత్ ఫైర్

**- తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి - రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం, గుర్తింపు, ఆకలి తీర్చే ఆయుధమన్న రేవంత్ రెడ్డి**

**- పదేళ్లు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్ కు సన్నబియ్యం ఆలోచన రాలేదని విమర్శలు**





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఇందిరమ్మ రాజ్యం లో పేదలు సుభిక్షంగా ఉండాలని సన్నబియ్యం ఇచ్చాం, రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొత్త రేషన్ కార్డులను ఇచ్చేందుకు తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. సాయుధ రైతాంగ పోరాటం చేసిన గడ్డ నల్గొండ, తుంగతుర్తి నల్గొండ చరిత్ర నే తెలంగాణ చరిత్ర అంటే అతిశయోక్తి కాదన్నారు. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టు, మూసీ ప్రాజెక్టు కట్టి నల్గొండ రైతులకు నీళ్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ ఉంటే గోదావరి జలాలు మూడు రోజులలో తీసుకు వస్తానని ఒకరు అంటున్నారని గ్లాస్ లో సోడా కాదు గోదావరి జలాలు తీసుకురావడానికని ఎద్దేవా చేశారు. 10 ఏళ్లు అధికారం లో ఉన్నపుడు ఎందుకు గోదావరి నీళ్లు తీసుకురాలేదని ప్రశ్నించారు. సొంత మండలానికి ఎంఆర్ఓ ఆఫీస్ తీసుకురాని సన్నాసి మమల్నిఅంటావా అని మండిపడ్డారు. 10 ఏళ్ళు అధికారం లో ఉన్న బీఆర్ఎస్ వాళ్లకు రేషన్ కార్డు లు ఇవ్వాలన్న ఆలోచన ఎందుకు రాలేదో చెప్పాలన్నారు.

### రైతులకు వేగంగా పథకాల అమలు

పేదలకు బుక్కెడు బువ్వ పెట్టాలన్న ఆలోచన పదేళ్లు పరిపాలించిన వారికి రాలేదన్నారు. మా ప్రభుత్వం మూడు కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నదని, బీఆర్ఎస్ హయాంలో గ్రామాల్లో బెల్టుషాప్ లు ఉంటే మా ప్రభుత్వం లో సన్నబియ్యం కోసం జనం బారులు తీరుతున్నారని గుర్తు చేశారు. మా ప్రభుత్వం పైన కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారు.. రైతులకు500 రూపాయల బోనస్, సన్నబియ్యం,రైతు భరోసా,రైతు రుణ మాఫీ లాంటి పథకాలు ఇందిరమ్మ రాజ్యం లోనే సాధ్యమయ్యాయన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రైతు రుణ మాఫీ చేసి రుణ విముక్తి కల్పించామన్నారు. రైతు భరోసా ఇవ్వమని బీఆర్ఎస్ ప్రచారం చేసింది, కానీ 9 రోజులలోనే 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేసి వాళ్లలో సంతోషం నింపామని తెలిపారు. వ్యవసాయం దండుగ కాదు పండుగ చేశాం, 2.85 లక్షల ధ్యానం పండించి దేశం లోనే నెంబర్ 1 గా నిలిచామన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే ఇందిరమ్మ ఆత్మ సంతోషం గా ఉంటుంది, సోనియమ్మ కల నెరవేరుతుందని తెలిపారు.

### 5.6 లక్షల మంది కి రేషన్ కార్డులు

కొత్త గా 5.6 లక్షల మంది కి రేషన్ కార్డులు మంజూరు చేశామని సీఎం తెలిపారు. 26 లక్షల మంది పేర్లు కొత్తగా రేషన్ కార్డులలో నమోదు చేశామన్నారు. 3.10 కోట్లమంది కి సన్నబియ్యం పంపిణీ చేశాం, 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు 2 చీరలు పంపిణీ చేయబోతున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల గ్రూప్ లకు 21 వేల కోట్ల రుణాలను బ్యాంకుల ద్వారా అందిస్తున్నామని ఆర్టీసీ బస్ లలో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నాం ఇందుకోసం 6500 కోట్ల రూపాయల ఖర్చు చేశామని తెలిపారు. మహిళా సంఘాల లకు బస్ లు కొనిస్తున్నాం, పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేస్తున్నాం, సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయించి 1000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కి ఒప్పందం చేసుకుంటున్నామని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో ప్రభుత్వ స్కూల్స్ బాగు చేయించాం..60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి దేశం లోనే రికార్డ్ సృష్టించామని గుర్తు చేశారు.

### 2 ఏళ్ల లో లక్ష ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

2 ఏళ్ల లో లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ లక్ష కోట్ల తో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలేశ్వరం అయింది 60 ఏళ్ల లో కాంగ్రెస్ కట్టిన నాగార్జున సాగర్,శ్రీశైలం,ఎస్ ఆర్ ఎస్ పీ,జూరాల లాంటి ప్రాజెక్ట్ లు ఎలా ఉన్నాయి.? కాళేశ్వరం ఎలా ఉందో చర్చకు సిద్ధమా అని సవాల్ చచేశారు. ప్రాజెక్టుల వద్ద మిమ్మల్ని నీ ఊరి తీసినా పాపం లేదని మండిపడ్డారు. తుంగతుర్తి కి గోదావరి జలాలు తీసుకువచ్చి తీరుతామని రేవంత్ హామీ ఇచ్చారు. నల్గొండ జిల్లాలో ఒక గంజాయి మొక్క ఉంది, వచ్చే ఎన్నికల్లో పీకేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తల్ని గెలిపించే బాధ్యత మాదని త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి, స్థానిక సంస్థల ఎన్నికల్లో గొప్ప మెజారిటీ తో పార్టీ ని గెలిపించాలన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్ అధికారం లో ఉంటుంది తెలంగాణ గడ్డ పైన కాంగ్రెస్ జెండా ఎగురుతుంది, తెలంగాణ ను 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గా తీర్చిదిదుతామని భరోసా ఇచ్చారు.

## నిమిష ప్రియను రక్షించలేం

**- సుప్రీంకు తేల్చేసిన కేంద్రం**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) గల్ఫ్ దేశమైన యెమెన్ లో మరణశిక్ష పడిన కేరళ నర్సు నిమిష ప్రియను కాపాడే విషయంలో కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చేసింది. నిమిష ప్రియను రక్షించేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో దాఖలైన కేసు విచారణ సందర్భంగా అటార్నీ జనరల్ ఈ మేరకు స్పష్టత ఇచ్చారు. భారత్ తో దౌత్య సంబంధాలు లేని యెమెన్ లో నిమిష ప్రియ మరణశిక్షను ఆపే విషయంలో ఎలాంటి ఆప్షన్లూ లేవని ఏజీ వెంకటరమణి వెల్లడించారు. 2008లో 2లో..

## దేశవ్యాప్తంగా భారీ ఐటీ దాడులు

**- ఈ లిస్ట్ లో మీరు ఉన్నారా.?**




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశవ్యాప్తంగా ఆదాయపు పన్ను శాఖ భారీ ఆపరేషన్ చేపట్టింది. వ్యక్తులు, సంస్థలపైనా భారీ ఎత్తున దాడులు నిర్వహిస్తోంది. నకిలీ పత్రాలతో, క్లెయిమ్ లతో ఆదాయపు పన్ను మినహాయింపులు పొంది ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్న వారిని టార్గెట్ చేసుకుని ఈ దాడులు నిర్వహిస్తోంది. దేశంలోని వివిధ నగరాల్లో ఏకకాలంలో ఈ దాడులు జరుగుతున్నాయి. ఆదాయపు పన్ను వసూలు విషయంలో ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ, గడువులు పెంచుతూ మధ్యతరగతి, వేతన జీవులకు ఊరటనిస్తున్న ఐటీ శాఖ ఇప్పుడు ఫేక్ మినహాయింపులు తీసుకుంటున్న వారిపై 2లో..

## ఫైబర్ నెట్‌లో వైసీపీ కార్యకర్తల్ని నియమించి దోచుకున్నారు

**- ఏపీ ఫైబర్ నెట్ పై సీఎం చంద్రబాబు సమీక్ష**

**- సంస్థను మళ్లీ గాడినపెడదాం అంటూ అధికారులకు దిశానిర్దేశం**

**- కొత్త విధానాలు అమలు చేసి కనెక్షన్లు పెంచుకోవాలని సూచన**

**- భారత్ నెట్ కార్యక్రమంతో ఫైబర్ నెట్ అనుసంధానానికి ఆమోదం**



**అమరావతి** (ప్రశ్న న్యూస్) గతంలో 2014-19 మధ్య ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన ఏపీ ఫైబర్ నెట్ ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని దీన్ని తిరిగి గాడిలో పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో అన్నారు. సంస్థ ముందున్న సవాళ్లు, ఆర్థిక సమస్యలు, ఫైబర్ నెట్‌ను పూర్తి స్థాయిలో గాడిన పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కొత్త పాలసీ నిర్ణయాలపై సోమవారం నాడు సచివాలయంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రజలకు, విద్యార్థులకు, ప్రభుత్వ 2లో..

## రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగం

**- 'శ్రీమద్భాగవతం' ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి**

**- రామోజీ ఫిల్మ్ సిటీ దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో అన్న ముఖ్యమంత్రి**

**- 'రామాయణం' సీరియల్‌లా 'శ్రీమద్భాగవతం-పార్ట్1' విజయం సాధించాలని ఆకాంక్షించిన సీఎం**



**హైదరాబాద్** (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక రామోజీ ఫిల్మ్ సిటీలో 'శ్రీమద్ భాగవతం పార్ట్-1' చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్లాప్ కొట్టి సినిమా షూటింగ్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రామోజీ ఫిల్మ్ సిటీలో శ్రీమద్ భాగవతం చిత్రీకరణ జరగడం రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీ దేశంలోనే ఒక ప్రత్యేకమైన, విశిష్టమైన స్టూడియో 2లో..

## మంగళగిరిలో గుంతలు లేని రోడ్లే లక్ష్యం

**- అధికారులకు లోకేష్ 100 రోజుల ఛాలెంజ్**



**మంగళగిరి** (ప్రశ్న న్యూస్) ఏపీలోని మంగళగిరి నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నారా లోకేష్ ఈ సీటును తన కంచుకోటగా మార్చుకునేందుకు అంది వచ్చిన ఏ అవకాశాన్నీ వదులుకోవడం లేదు. ఇప్పటికే మంగళగిరిలో ఎలక్ట్రిక్ బస్సుల్ని రాష్ట్రంలో అందరి కంటే ముందుగా 2లో..

## మిమ్మల్ని కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నా

**మాతంగి స్వర్ణలత భవిష్యవాణి**

**- కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో అది అనుభవిస్తారు**

**- పిల్లలను తల్లిదండ్రులు విచ్చలవిడిగా వదిలేస్తున్నారు..**

**- రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని హెచ్చరిక**

2లో..



## కవితపై మండలి చైర్మన్‌కు తీన్మార్ మల్లన్న ఫిర్యాదు

**- కవిత అనుచరులు విధ్వంసం సృష్టించారని ఫిర్యాదు**

**- తనకు రక్షణ కల్పించాలని చైర్మన్‌ను కోరినట్లు తీన్మార్ మల్లన్న వెల్లడి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఆదివారం తనపై హత్యాయత్నం జరిగిందని, ఈ విషయంపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. కవిత అనుచరుల విధ్వంసాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ఆదివారం క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి జరిగింది. ఈరోజు మండలి చైర్మన్?ను కలిసిన మల్లన్న దాడి ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అనుచరులు క్యూ న్యూస్ కార్యాలయానికి వచ్చి చేసిన విధ్వంసాన్ని చైర్మన్‌కు వివరించానని తెలిపారు. డీజీపీని కూడా కలిసి ఫిర్యాదు చేస్తానని ఆయన వెల్లడించారు. కార్యాలయంపై దాడి నేపథ్యంలో తనకు రక్షణ కల్పించాలని చైర్మన్‌ను కోరానని తీన్మార్ మల్లన్న తెలిపారు.కవితపై ఎథిక్స్ కమిటీకి ఫిర్యాదు చేసి, చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. దాడి ఘటనపై విచారణ జరుపుతామని మండలి చైర్మన్ హామీ ఇచ్చారని వెల్లడించారు. కవిత బీసీ నినాదం వినిపించడంపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. బీసీల కట్టుబాట్లు, పదజాలం ఏమిటో కవితకు 2లో..

## తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలి

**- మహిళా కమిషన్‌కు తెలంగాణ జాగృతి ఫిర్యాదు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మహిళా కమిషన్ కార్యాలయం ఎదుట తెలంగాణ జాగృతి మహిళా నాయకుల ఆందోళనకు దిగారు. ఫిర్యాదు చేయడానికి వస్తే చైర్ పర్సర్ అందుబాటులో లేకపోవడంతో వారు నిరసన తెలిపారు. ఎమ్మెల్సీ కవితపై, మహిళా లోకంపై అసభ్యకరమైన వ్యాఖ్యలు, అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తమ ఫిర్యాదు తీసుకునే వరకు అక్కడి నుంచి కదిలేది లేదని మహిళా కమిషన్ ఆఫీసు ఎదుట బైటాయించి నిరసన తెలిపారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని కోరుతూ లా అండ్ ఆర్డర్ ఐజీ రమణ కుమార్ కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఆదివారం నాడు 2లో..

## తెలంగాణ హైకోర్టు సీజేఐగా అపరేష్ కుమార్ సింగ్

**- దేశంలో పలువురు ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల బదిలీలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నియమితులయ్యారు. పలువురు ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల బదిలీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సులను రాష్ట్రపతి ఆమోదించడంతో కేంద్ర న్యాయశాఖ బదిలీ 2లో..

## విభేదాలు వివాదాలుగా మారకూడదు

విభేదాలు ఎప్పుడూ వివాదాలుగా మారకూడదని, అలాగే పోటీ.. సంఘర్షణగా మారకూడదని ఆయన అన్నారు. చైనా పర్యటనలో ఉన్న జైశంకర్ ఆ దేశ విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. టియాంజిన్ వేదికగా మంగళవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకోవాలని, మంచి ఫలితాలు రావాలని కోరుకున్నట్లు చెప్పారు.ఇరుదేశాల విదేశాంగ శాఖ మంత్రుల సమావేశంలో జైశంకర్ మాట్లాడుతూ, దూరదృష్టితో ఆలోచించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అక్టోబర్ 2024లో మోదీ, జిన్‌పింగ్ సమావేశమయ్యారని, నాటి నుంచి సంబంధాలు సానుకూల దిశలో ముందుకు సాగుతున్నాయని అన్నారు. రెండు దేశాలు కూడా బాధ్యతాయుతంగా కొనసాగించాలని వ్యాఖ్యానించారు. క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకొని చర్చించుకుంటే రెండు దేశాలకు మేలు జరుగుతుందని అన్నారు. ఐదేళ్ల విరామం అనంతరం మానససరోవర్ యాత్ర పునఃప్రారంభమైందని, ఇందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇందుకు చైనాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదితో 75 ఏళ్లు పూర్తవుతుందని పేర్కొన్నారు. ద్వైపాక్షిక సంబంధాల విషయంలో గత తొమ్మిది నెలల్లో కీలక పురోగతి సాధించామని, సరిహద్దు వెంబడి ఘర్షణ వాతావరణం లేకుండా చూసుకున్నామని ఆయన అన్నారు. ఆర్థికంగా రెండు బలమైన దేశాలు కలిసి ముందుకు వెళితే త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని జైశంకర్ అన్నారు. భారత్, చైనా సంబంధాలు ప్రపంచానికి కూడా మేలు చేస్తాయని అభిప్రాయపడ్డారు. రేపు జరగనున్న సమావేశంలో తీవ్రవాదం, ఉగ్రవాదం, వేర్పాటువాదం తదితర అంశాలపై చర్చ జరగాల్సి ఉందని అన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయాలనే కృత నిశ్చయంతో భారత్ ఉందని జైశంకర్ అన్నారు. విదేశాంగ మంత్రిగా ఇరుదేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత వాంగ్ యీపై ఉందని అన్నారు.

## పాకిస్థాన్ క్రికెట్‌లో సంక్షోభం

పాకిస్తాన్ నిర్వహించిన ఆడిట్ రిపోర్ట్ ద్వారా వెల్లడైంది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఈ అవకతవకలు మొత్తం 600 కోట్ల రూపాయలకు పైగా ఉన్నట్లు రిపోర్ట్ తెలిపింది. ఈ ఆడిట్ నివేదిక పాకిస్తాన్ క్రికెట్ బోర్డు యొక్క ఆర్థిక నిర్వహణలో తీవ్రమైన లోపాలను బయటపెట్టింది. దీనితో బోర్డు ఇప్పుడు తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది. ఆడిట్ రిపోర్ట్ ప్రకారం, టికెటింగ్ కాంట్రాక్టులు, మీడియా హక్కులు, బ్రాడ్‌కాస్టింగ్ ఒప్పందాలు పారదర్శకత లేకుండా కేటాయించినట్టు గుర్తించారు. రూ.500 కోట్ల స్పాన్సర్‌షిప్ మొత్తం రికవరీ కాకపోవడం ఆడిట్‌లో బయటపడింది. అలాగే, రూ.43.9 కోట్ల మీడియా హక్కులను రిజర్వ్ ధర కంటే తక్కువకు ఇచ్చినట్లు గుర్తించబడింది. అలాగే,అంతర్జాతీయ మ్యాచ్‌ల సమయంలో భద్రత కోసం పోలీసులకు భోజన ఖర్చుల కింద రూ.6.3 కోట్లు చెల్లించినట్లు తెలిపింది. ఇది అనవసరమైన ఖర్చుగా గుర్తించబడింది. అంతేకాక, మ్యాచ్ అధికారులకు రూ.38 లక్షల అధిక చెల్లింపులు, మీడియా డైరెక్టర్‌ను నెలకు 9 లక్షల రూపాయలతో నియమించడం వంటి అక్రమ నియామకాలు కూడా జరిగాయని వివరించింది. ఇంకా, 2023 ఫిబ్రవరి నుంచి జూన్ 2024 వరకు పీసీబీ ఛైర్మన్‌కు యుటిలిటీ ఛార్జీలు, ఇంధనం, వసతి కోసం రూ.41 లక్షలు అనధికారంగా చెల్లించినట్లు రిపోర్ట్ వెల్లడించింది. ఈ చెల్లింపులు పీసీబీ ఛైర్మన్ మొహిసిన్ నక్వీ పాక్ హోం మంత్రిగా ఉన్న సమయంలో జరిగాయని, ఇది చట్టవిరుద్ధమని ఆడిట్ రిపోర్ట్ పేర్కొంది.ఈ అవకతవకలు పీసీబీలో దీర్ఘకాలంగా నడుస్తున్న అవినీతి, రాజకీయ జోక్యం, మరియు నిర్వహణ లోపాలను సూచిస్తున్నాయి. పాకిస్తాన్ ఒకప్పుడు అంతర్జాతీయ క్రికెట్ లో శక్తివంతమైన టీమ్ గా గుర్తింపు పొందినప్పటికీ, ఇటువంటి ఆర్థిక అక్రమాలు మరియు నిర్వహణ సమస్యల కారణంగా తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయింది. తాజాగా ఆడిట్ రిపోర్ట్ బయటకు రావడంతో, పాకిస్థాన్ క్రికెట్ మరోసారి సంక్షోభంలో చిక్కుకుంది.

## భూమి పైకి శుభాంశు శుక్లా తిరుగు ప్రయాణం

25న నింగిలోకి దూసుకెళ్లిన విషయం విదితమే. అంతరిక్ష కేంద్రం నుంచి భూమికి వచ్చేందుకు వీలుగా శుభాంశు బృందం డ్రాగన్ వ్యోమనౌకలోకి చేరుకుంది. నలుగురు వ్యోమగాములు తమ తమ స్థానాల్లో కూర్చున్నారు. భారత కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం గం. 4.35 నిమిషాలకు వ్యోమనౌక అంతరిక్ష కేంద్రంతో విడిపోనుంది. అనంతరం భూవాతావరణంలోకి ప్రవేశిస్తుంది. వ్యోమనౌక దాదాపు 21 గంటల పాటు ప్రయాణించి నేడు మధ్యాహ్నం 3 గంటలకు అమెరికాలోని కాలిఫోర్నియా తీరానికి సమీపంలో సముద్ర జలాల్లో దిగుతుంది. అనంతరం వారిని అక్కడి నుంచి క్వారంటైన్‌కు తరలిస్తారు. దాదాపు వారం రోజుల పాటు వ్యోమగాములు ఫ్లైట్ సర్జన్ పర్యవేక్షణలో ఉంటారు. యాక్సియం–4 మిషన్‌లో భాగంగా శుభాంశు బృందం గత నెల 25న నింగిలోకి వెళ్లగా, 28 గంటల ప్రయాణం అనంతరం అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించింది. వీరి బృందం దాదాపు 15 రోజుల పాటు పలు ప్రయోగాలు చేసింది. ప్రయోగాల్లో భాగంగా వ్యోమగాముల బృందం తమ మానసిక ఆరోగ్యంపై అధ్యయనం నిర్వహించింది.

### తెలంగాణ హైకోర్టు సీజేఐగా

## అపరేష్ కుమార్ సింగ్

ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ తెలంగాణ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఝూర?ండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఎం. ఎస్. రామచంద్రరావును త్రిపుర హైకోర్టుకు, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ కే. ఆర్. శ్రీరామ్‌ను రాజస్థాన్‌కు, రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేశారు. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ బట్టు దేవానంద్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఆయన గతంలోనూ ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు.

## తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలి

ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై తెలంగాణ మహిళా కమిషన్ కు తెలంగాణ జాగృతి మహిళా విభాగం నాయకులు ఫిర్యాదు చేశారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అందుబాటులో లేకపోవడంతో మహిళా కమిషన్ సభ్యులు సుదం లక్ష్మీ, రేవతి రావు, ఉమ, అప్రోజ్ సహీనాకు ఫిర్యాదు లేఖ ఇచ్చారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎల్ బీ నగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తెలంగాణ జాగృతి, వివిధ కుల సంఘాల నాయకుల నిరసన తెలిపారు. తీన్మార్ మల్లన్నపై ఎల్ బీ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తెలియదని వ్యాఖ్యానించారు. బీసీల రాజకీయాన్ని నిలువరించాలనే ఉద్దేశంతోనే ఆమె ఈ నినాదం ఎత్తుకున్నారని ఆరోపించారు. మరోవైపు, క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి కేసు నేపథ్యంలో పోలీసు శాఖ తీన్మార్ మల్లన్నకు చెందిన ఇద్దరు గన్‌మన్లను సరెండర్ చేసింది. పోలీసు శాఖ ఇద్దరి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. తీన్మార్ మల్లన్న చెబితే తాము కాల్పులు జరిపామని పోలీసులు విచారణలో తెలిపారు. అంతకుముందు, తీన్మార్ మల్లన్న ఈ దాడిపై మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు కవితపై కేసు నమోదు చేశారు.

## మంగళగిరిలో గుంతలు లేని రోడ్లే లక్ష్యం

ప్రారంభించిన లోకేష్, ఇప్పుడు మరో విషయంలో అధికారులకు టార్గెట్ పెట్టేశారు. అందుకు 100 రోజుల గడువు కూడా ఇచ్చారు.రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే మంగళగిరిలో రూడ్లపై గుంతలు ఎక్కువగానే ఉన్నట్లు తాజాగా గుర్తించిన మంత్రి నారా లోకేష్ అధికారులతో దీనిపై సమీక్ష నిర్వహించారు. దీంతో 100 రోజుల్లో మంగళగిరిని గుంతలు లేని పట్టణంగా మార్చాలని అధికారులకు లోకేష్ టార్గెట్ ఇచ్చారు.

మంగళగిరిలో ఎక్కడా రూడ్లపై గుంతలు లేకుండా చూడాలన్నారు. దీన్నో సవాల్ గా తీసుకుని పని చేయాలని అధికారులకు లోకేష్ సూచించారు.అలాగే స్వచ్ఛత విషయంలో మంగళగిరిని టాప్ లో నిలబెట్టేందుకు 4.40 కోట్ల రూపాయలతో అత్యాధునిక చెత్త వాహనాలను నారా లోకేష్ ప్రారంభించారు. ఇందులో చెత్తను తరలించేందుకు రెండు రిఫ్యూజ్ కాంపాక్టర్ మెషిన్ వాహనాలు, రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలతో పాటు బీటీ రహదారుల గుంతలు పూడ్చే అధునాతన పాత్ హోల్ రోడ్ రిపేర్ వాహనం కూడా ఉంది.

వీటిని ఉండవల్లిలోని తన నివాసం నుంచే లోకేష్ ప్రారంభించారు. మరోవైపు మంగళగిరిలో గుంతలు లేని రోడ్ల లక్ష్యాన్ని వంద రోజుల్లో సాధించాలని అధికారులకు టార్గెట్ పెట్టిన నారా లోకేష్ ఆ 100 రోజులు పూర్తయిన తర్వాత ప్రజల నుంచి వీటిపై ఫిర్యాదులు కూడా స్వీకరించాలని మరో ఆదేశం కూడా ఇచ్చారు. అదీ వాట్సాప్ లేదా స్వచ్ఛాంధ్ర యాప్ ద్వారా ఈ ఫిర్యాదులు స్వీకరించేలా చూడాలన్నారు. తద్వారా మంగళగిరిలో రహదారుల విషయంలో ఇకపై ఫిర్యాదులు లేకుండా అధికారులకు టార్గెట్లు ఫిక్స్ చేసేశారు.

## నిమిష ప్రియను రక్షించలేం

నర్సుగా పనిచేసేందుకు కేరళ నుంచి యెమెన్ వెళ్లిన నిమిష ప్రియ తిరిగి 2011లో స్వరాష్ట్రానికి వచ్చి థామస్ ను పెళ్లి చేసుకుంది. యెమెన్ లో నిబంధనల ప్రకారం వ్యాపారం చేసేందుకు అక్కడి స్థానిక వ్యాపార భాగస్వామిని ఎంచుకోవాలి. అలా వీళ్లిద్దరూ స్థానిక వ్యాపారి మెహదీ అనే వ్యక్తిని ఎంచుకున్నారు. కూతురు ఫంక్షన్ కోసం భారత్ వచ్చిన నిమిష ప్రియ, ఓ పని ఉండి భర్త రాకపోవడంతో ఒంటరిగానే యెమెన్ వెళ్లింది.అక్కడ మెహదీ ఆమెను ఏమార్చి డబ్బులు లాక్కుని, భార్యగా నమ్మించి కాపురం చేయడం ప్రారంభించాడు. చివరికి అతనికి మత్తు మందు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేయగా డోస్ ఎక్కువై చనిపోయాడు. ఈ కేసులో నిమిష ప్రియ సౌదీకి పారిపోతుండగా 2017లో పోలీసులు పట్టుకున్నారు. ఆ తర్వాత విచారణలో ఆమెను దోషిగా తేల్చారు. దీంతో ఈ నెల 16న ఆమెకు ఉరిశిక్ష విధించబోతున్నారు. దీన్ని ఆపేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నా దౌత్య సంబంధాల్లేని యెమెన్ తో ప్రైవేట్ లాబీయింగ్ మినహా మరో అవకాశం లేకుండా పోయింది. మరోవైపు యెమెన్ లో మృతుల కుటుంబాలకు కొంత డబ్బు ఇచ్చి ఉరిశిక్ష నుంచి బయటపడే అవకాశం ఉంది. దీంతో 8.6 కోట్లు ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. అయితే మృతుడి కుటుంబ సభ్యుల నుంచి స్పందన లేకపోవడంతో నిమిష ప్రియకు ఉరిశిక్ష తప్పేలా లేదు.

## దేశవ్యాప్తంగా భారీ ఐటీ దాడులు

కొరడా ఝుళిపిస్తోంది. ముఖ్యంగా రాజకీయ పార్టీలకు విరాళాలు, ట్యూషన్ ఫీజులు, వైద్య ఖర్చుల విషయంలో ఫేక్ డాక్యుమెంట్లు సమర్పించడం ద్వారా భారీగా ఖజానాకు గండి కొడుతున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఐటీ చెల్లింపుదారులు ఆయా మినహాయింపులు పొందేందుకు వీలుగా వీరికి ఫేక్ పత్రాలు తయారీ, సమర్పణ విషయంలో సహకరిస్తున్న వ్యక్తులు, సంస్థలపై దాడులు చేస్తున్నారు. అలాగే పలువురు అకౌంటెంట్ల కార్యాలయాలపైనా ఈ దాడులు జరుగుతున్నాయి. వాస్తవానికి నకిలీ పత్రాలతో మినహాయింపులు తీసుకున్న పలువురు వ్యక్తులు, సంస్థల రిటర్న్ లపై అనుమానం వచ్చి సవరించిన రిటర్న్ లు దాఖలు చేయాలని ఐటీ శాఖ నోటీసులు పంపినా పట్టించుకోని వారిని టార్గెట్ చేసుకుని ఈ దాడులు నిర్వహిస్తున్నారు. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం రాజకీయ పార్టీలకు విరాళాలు, పిల్లల ట్యూషన్ ఫీజులు, వైద్య ఖర్చుల్ని రిటర్న్ లు వేసేటప్పుడు మినహాయింపులుగా చూపించుకోవచ్చు. అయితే ఇదే అదనుగా ఫేక్ పత్రాలు సృష్టించి భారీగా మినహాయింపులకు క్లెయిమ్ చేస్తున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. వీటిని అరికట్టేందుకు ఐటీ శాఖ చేస్తున్న ప్రయత్నాలు పూర్తిగా ఫలించట్లేదు. ఈ నేపథ్యంలో దాడులు చేసి కేసులు నమోదుచేస్తున్నారు.

### మిమ్మల్ని కడుపులో పెట్టుకుని

## కాచుకుంటున్నా

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) 'కడుపున పుట్టిన పిల్లలను మీరు విచ్చలవిడిగా వదిలేస్తున్నారు కానీ, మిమ్మల్ని అందరినీ నేను కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నా' అంటూ మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం రంగం, భవిష్యవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చికుండపై నిలబడి మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. రాబోయే రోజుల్లో వర్షాలు సమృద్ధిగా కురిపిస్తానని, పాడిపంటలతో సిరులు కురిపించే బాధ్యత తనదేనని మాతంగి నోట అమ్మవారు పలికారు. అయితే, రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని, అగ్ని ప్రమాదాలు పొంచి ఉన్నాయని హెచ్చరించారు. కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో వారు అది అనుభవిస్తారు, తాను అడ్డురానని స్పష్టం చేశారు. 'ఈసారి చాలా సంతోషంగా పూజలు చేశారు. ఏడాదికి ఒక్కసారి కాకుండా నిత్యం కొలిచే వారికే నా ఆశీస్సులు ఉంటాయి' అని స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. ఉజ్జయినీ మహంకాళి బోనాల ఉత్సవంతో సంతృప్తి చెందావా అని అర్చకులు ఆమెను ప్రశ్నించారు. అందుకు మాతంగి స్వర్ణలత సమాధానం చెబుతూ ప్రజలంతా డప్పుచప్పుళ్లతో ఆనందోత్సాహాల నడుమ తనకు బోనాలు సమర్పించారని తెలిపారు. వచ్చిన ప్రతి బోనాన్ని తాను సంతోషంగా అందుకున్నానని పలికారు. కానీ, ఏటా ఉత్సవానికి ఏదో ఒక ఆటంకం కల్పిస్తున్నారని తనను ఎవరూ లెక్కచేయడం లేదని అమ్మవారు చెప్పారు. రాసుల కొద్దీ సంపదను తాను రప్పించుకుంటున్నా, గోరంతైనా తనకు దక్కడంలేదని, సక్రమంగా పూజలు జరిపించాలి బాలకా అంటూ అమ్మవారు ఆగ్రహించారు. తాను కన్నెర్ర జేస్తే, రక్తం కక్కుకుని చస్తారంటూ హెచ్చరించారు. అమ్మవారి ప్రశ్నలకు ఆలయ ప్రధానార్చకుడు సమాధానమిస్తూ ప్రత్యక్షంగా, పరోక్షంగా తాము దగ్గరుండి పూజలు చేయిస్తున్నామని తెలిపారు. ఇక నుంచి ఎలాంటి లోటుపాట్లు, పొరపాట్లు జరగనివ్వబోమని అమ్మవారిని వేడుకున్నారు. దీంతో అమ్మవారు పూనిన మాతంగి స్వర్ణలత శాంతించారు.

### ఫైబర్ నెట్‌లో వైసీపీ కార్యకర్తల్ని

## నియమించి దోచుకున్నారు

విభాగాలకు ఉపయోగపడాల్సిన వ్యవస్థను గత ప్రభుత్వం రాజకీయ అవసరాల కోసం వాడుకుందని దీంతో ఫైబర్ నెట్ ప్రాజెక్టు లక్ష్యం దెబ్బతిందని సీఎం అన్నారు. 2019లో 8.70 లక్షల కనెన్షన్‌లు ఉండగా వైసీపీ ప్రభుత్వంలో వాటి సంఖ్య 4.50 లక్షలకు పడిపోవడమే ఇందుకు నిదర్శనం అని గుర్తు చేశారు. "నాడు కేవలం 130 మంది ఉద్యోగులతో సంస్థను అద్భుతంగా నడిపాం, 8 లక్షలకు పైగా కనెక్షన్లు ఇచ్చాం కానీ వైసీపీ ప్రభుత్వం తన పార్టీ కార్యకర్తలకు ఉద్యోగుల కోసం సంస్థలో లేని పోస్టులు సృష్టించింది. 130 మంది ఉద్యోగులను 1,350కి పెంచి దోచుకుంది. ప్రభుత్వ వ్యవస్థల్లో వందల, వేల మందిని నియమించి పార్టీ కోసం పని చేయించుకునే కొత్త తరహా అవినీతికి గత ప్రభుత్వం పాల్పడింది. ఫైబర్ నెట్‌లో సొంత వాళ్లను నియమించి పార్టీ కోసం పని చేయించుకున్నారు. దీనికి కారణమైన వారిని గుర్తించాలి. నాటి నియామకాలపై విచారణ జరిపి అన్ని వివరాలు వెలుగులోకి తీసుకురావాలి. ఇదే సమయంలో నాటి తప్పులను సరిదిద్ది భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి" అని సీఎం అన్నారు. ప్రస్తుతం 4,53,525 వరకు ఉన్న కనెక్షన్లను తిరిగి 8 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలని సూచించారు.

### 10 ఏళ్లలో కేంద్రం నుంచి రూ.1,900 కోట్లు

భారత్ నెట్ తో ఏపీ ఫైబర్ నెట్‌ను అనుసంధానించేందుకు ముఖ్యమంత్రి అనుమతించారు. ఈ ప్రోగ్రాంలో భాగంగా ఏపీ ఫైబర్ నెట్‌కు 2025 నుండి 2035 వరకు రూ.1,900 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. చిత్తూరు, విశాఖపట్నం జిల్లాల్లోని 1,692 గ్రామ పంచాయతీల ఫైబర్ నెట్‌వర్క్‌ను లీనియర్ నుంచి రింగ్ ఆర్కిటెక్చర్‌కు మార్చేందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. 480 కొత్త గ్రామ పంచాయతీలకు రింగ్ ఆర్కిటెక్చర్‌తో కనెక్టివిటీ కల్పిస్తారు. ఇందుకోసం మొత్తం రూ.430 కోట్లు కేంద్రం ఇస్తుంది. ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఒక ప్రత్యేక వాహక సంస్థ (ఎస్పీవీ) ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

### కనెక్షన్లు పెంచడంపై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర స్థాయి పెట్టుబడి వ్యయం, నిర్వహణ వ్యయం పైనా సమీక్షలో ముఖ్యమంత్రి చర్చించారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో కనెక్షన్ల తగ్గుదలకు గల కారణాలను విశ్లేషించారు. 2014%–%19లో రూ. 149కి ట్రిపుల్ ప్లే (ఫోన్ ం ఐపీటీవీ ం ఇంటర్నెట్) ద్వారా 150 ఛానెళ్లతో సేవలు అందించగా, 2019%–%24లో నెల వారీ చార్జీలను రూ.350కి పెంచడంతో పాటు నాణ్యత లేని ప్రసారాలు అందించడం వల్ల కనెక్షన్లు తగ్గినట్టు అధికారులు తెలిపారు. ఫైబర్ నెట్‌కు సెట్ టాప్ బాక్స్ సరఫరాదారుల ఎంపికను తక్షణమే పూర్తి చేయాలని, కొత్త బాక్స్‌లను తీసుకున్న స్థానిక కేబుల్ ఆపరేటర్ తో ఆదాయానికి సంబంధించిన విధానాన్ని పునః సమీక్షించాలని సూచించారు. దూర ప్రాంతాల్లో సెట్ టాప్ బాక్స్ సరఫరా కోసం ప్రైవేట్ సంస్థలను కూడా భాగస్వాములుగా తీసుకోవాలని అన్నారు.

### 12,946 పంచాయతీలకు ఫైబర్ నెట్

గ్రామ పంచాయతీలను నెట్ అనుసంధానంలో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. రాష్ట్రంలో ఇప్పటివరకు 12,946 గ్రామ పంచాయతీలకు ఫైబర్ నెట్ సౌకర్యం కల్పించడం జరిగింది. 104 ప్రభుత్వ సంస్థలు–కార్యాలయాలకు ఫైబర్ నెట్ కనెక్షన్లు ఉన్నాయి. ప్రస్తుతం 5 ప్యాకేజీల రూపంలో గృహాలకు ఫైబర్ నెట్ కనెక్షన్లు అందిస్తున్నారు. 21,000 కంటే ఎక్కువ సంస్థలు హై–స్పీడ్ బ్రాడ్ బ్యాండ్‌ను పొందుతున్నాయి. 175 టెలికాం టవర్స్ తో లింక్ చేశారు. దీనిని మరింత అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 442 ఉద్యోగులు, అధికారులు ప్రస్తుతం సంస్థలో పనిచేస్తున్నారు.

### ఫైబర్ నెట్ విస్తరణలో దేశంలోనే టాప్

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 78,355 కి.మీ. మేర ఫైబర్ నెట్ విస్తరించగా, మొత్తం 2 లక్షల కి.మీ. మేర ఫైబర్ నెట్ లైన్ వేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఫైబర్ నెట్ విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా ముందుంది. ఆంధ్రప్రదేశ్ తర్వాత స్థానంలో మహారాష్ట్ర 50,481 కి.మీ, తమిళనాడు 49,616 కి.మీ, గుజరాత్ 35,246 కి.మీ, తెలంగాణ 29,143 కి.మీ. మేర ఫైబర్ నెట్ కలిగి ఉన్నాయి.

## రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగం

అని ఆయన ప్రశంసించారు. రామాయణం, మహాభారతం, భాగవతం వంటి పౌరాణిక గ్రంథాలు మన జీవనంలో అంతర్భాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఇలాంటి గొప్ప కథలను ప్రస్తుత తరానికి మరోసారి దృశ్యకావ్యం రూపంలో అందించాలనే నిర్ణయం తీసుకున్న నిర్మాతలను ఆయన అభినందించారు. తరం మారుతున్న ఈ తరుణంలో ఇలాంటి అద్భుతమైన ఆధ్యాత్మిక కథాంశంతో సినిమా తీయడం గొప్ప విషయమని కొనియాడారు. దాదాపు 40 ఏళ్ల క్రితం టీవీల్లో రామాయణం సీరియల్ వస్తుందంటే బయట రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారిపోయేవని, ప్రజలందరూ టీవీల ముందు కూర్చుని చూసేవారని ఆయన పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అంతలా ఆ సీరియల్ ప్రజాధారణ పొందిందన్నారు. 'రామోజీ ఫిల్మ్ సిటీ వంటి గొప్ప స్టూడియో తెలంగాణలో ఉందని చెప్పడానికి నేను గర్విస్తున్నాను' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ఫిల్మ్ సిటీ కేవలం చిత్ర నిర్మాణానికే కాకుండా, పర్యాటకానికి, రాష్ట్ర ప్రతిష్ఠకు కూడా ఎంతగానో దోహదపడుతుందని ఆయన పరోక్షంగా సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవిష్యత్ ఆర్థిక లక్ష్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. అలాగే, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఇందుకోసం ఒక సమగ్రమైన '2047 విజన్ డాక్యుమెంట్'ను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఈ డాక్యుమెంట్‌లో సినీ రంగానికి ఒక ప్రత్యేక అధ్యాయం (చాప్టర్) ఉంటుందని స్పష్టం చేశారు. 'రామానంద్ సాగర్ తీసిన రామాయణం సీరియల్ గతంలో ఎంతటి ప్రజాదరణ పొందిందో 'శ్రీమద్ భాగవతం పార్ట్–1' కూడా అంతే పెద్ద విజయం సాధించాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని రేవంత్ రెడ్డి తన ప్రసంగాన్ని ముగించారు.ఈ చిత్రం తెలంగాణలో ఆధ్యాత్మిక చిత్ర నిర్మాణానికి కొత్త ఊపిరి పోస్తుందని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా సినీ రంగానికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ ఏన్జి జి ఓస్ అసోసియేషన్

## మైదుకూరు ఎన్నికలు ఏకగ్రీవం

**- అధ్యక్షలుగా గజ్జల చంద్ర మౌళి - కార్యదర్శి గా మాచనూరు రాఘవ**

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం)** మైదుకూరు తాలూకా ఏపీయన్ జీజీఓ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికలకు ఎన్నికల అధికారి గా జిల్లా ఏపియన్జి జీఓ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సహాయ ఎన్నికల అధికారిగా రాజశేఖర్, అబ్జర్వర్ గా జిల్లా కార్యదర్శి డి రవికుమార్ ఎన్నికలను నిర్వహించారు.. ఈ ఎన్నికలు కు ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షలు బి శ్రేనివాసులు రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు. కడప జిల్లా అధ్యక్షుడు బలపనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించారు.మైదుకూరు తాలూకా ఏపీయన్జీజీఓ అధ్యక్షులుగా గజ్జల చంద్రమౌళి, కార్యదర్శిగా మాచనూరు రాఘవయ్య, కోశాధికారి లక్కినేని బాబుసహా అధ్యక్షలు అర్జున్ ఉపాధ్యక్షులు గా పెంచల్ రెడ్డీ, రాజన్న, గురు ప్రసాద్, మేరీ సువర్ణ సంయుక్త కార్యదర్శులు గా డాక్టర్ వి.సుధ , పద్మావతీ, మునేయ్య, పి.వి.రామ గుప్త, తులసమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బలపనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ టీం లో ప్రతీ ఒక్కరూ ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని, ఉద్యోగులు ఎదుర్కొనే ప్రతి సమస్యను తనదిగా భావించి వారికి న్యాయం చేయాలని ఆయన ఎన్నికైన సభ్యులను కోరారు జిల్లా అధ్యక్షలు బి. శ్రీనివాసులు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి రవి కుమార్, జిల్లా సహా అధ్యక్షలు తిమ్మా రెడ్డి, జిల్లా కోశాధికారి నిత్య పూజయ్య పద్మనాభానీ, సదా శివయ్య ఎన్నికైన సభ్యులకు శు బాకానీక్షులు తెలిజేశారు.పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## గొంది గ్రామంలో దొంగల హల్ చల్

**నరసాపురం** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం గొంది గ్రామంలో దొంగలు హల్ చల్ చేశారు గ్రామంలోని రెండు ఇల్లు దేవాలయాల్లో వరుస చోరీలకు పాల్పడ్డారు తాళాలు పగలగొట్టి సుమారు 3 కాసుల బంగారం సుమారు 25 తులాల వెండి ఆభరణాలను దోచుకుపో యారు బాధితులు ఫిర్యాదు తో పోలీసులు సంఘటన ప్రదేశాన్ని చేరుకున్నారు. క్లూస్ టీమ్ సహాయంతో వేలిముద్రలు సేకరిస్తున్నారు.

## సింహాచలానికి పోటెత్తిన భక్తులు

**సింహాచలం** విశాఖ సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వా మిని దర్శించుకోవడా నికి భక్తులు పోటెత్తారు. గిరిప్రదక్షిణ, ఆర్జిత సేవలు, గరుడ సేవలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. సింహాద్రినాథుడి ఆర్జిత సేవల్లో భాగంగా గరుడ సేవను ఘనంగా జరిపించారు. సింహాద్రినాథుడు ఉత్సవమూర్తి ప్రతినిధి గోవిందరాజ స్వామిని సర్వాభరణాలతో అందంగా అలంకరించి గరుడ వాహనంపై ఆశీనులను చేశారు. భక్తులు గోత్రనామా లతో సంకల్పం చెప్పి వారి పేరిట ప్రత్యేక పూజాది కార్యక్రమాలు జరిపిం చారు. సేవలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గరుడ సేవలో పాల్గొంటే భక్తుల గ్రహదోషాలు తొలగిపోతాయని, వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో కలకాలం చల్లగా ఉంటాయన్నది అప్పన్న భక్తకోటి ప్రగాఢ విశ్వాసం.

## మహిళా కమిషన్ ముందు జాగృతి నిరసన

**సికింద్రాబాద్ :** ఇటీవల ఎమ్మెల్సీ కవిత పట్ల తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యల నేపద్యంలో తెలంగాణ జాగృతి విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ మహిళా కమిషన్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. తీన్మార్ మల్లన్న పై కెసు నమోదు చేసి అరెస్ట్ చేసే వరకు ఇక్కడి నుండి కదలమని హెచ్చరిస్తున్న మహిళలు. చైర్ పర్సన్ నేరెళ్ల శారద ను కలిసి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్సీ కవిత పట్ల తీన్మార్ మల్లన్న చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై మండిపడ్డారు.

తెలంగాణలో మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని అన్నారు. తెలంగాణ ఆడపడుచులను, మహిళలను అవమానించే విధంగా తీన్మార్ మల్లన్న మాట్లాడిన మాటలు తెలంగాణ మహిళా సమాజాన్ని కంటతడి పెట్టించినట్లు తెలిపారు. తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో తగిన గుణపాఠం చెబుదామని హెచ్చరించారు.

## మద్యం మత్తులో పోకిరీల హంగామా

**ఉప్పల్** మద్యం మత్తులో పోకిరీలు రెచ్చిపోయారు. ఉప్పల్ చీ రోడ్డు వద్ద వాహనాలతో రోడ్డు బ్లాక్ కావడంతో క్యాబ్ డ్రైవర్ హారన్ కొట్టాడు.

దీంతో రెచ్చిపోయిన దుండగులు క్యాబ్ డ్రైవర్పై గొడవకు దిగారు. అంతటితో ఆగకుండా కారు డోర్ తెరిచి, లోపల కూర్చున్న ఐటీ ఉద్యోగులపై దాడి చేశాడు. పోకిరీల వికృత చేష్టలతో కారును స్టార్ట్ చేయగా స్కూటీపై కారును వెంబడించారు. దీంతో కారులో ఉన్నవారు పోలీసులను ఆశ్రయించటంతో దుండగులు పరారయ్యారు

### అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ అధ్వర్యంలో

## రక్తదాన శిబిరం

**హైదరాబాద్** అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ హైదరాబాద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో సైదాబాద్ లోని కమ్యూనిటీ మసీద్ లో రక్తదాన శిబిరనీ నిర్వహించారు.కమ్యూనిటీ మహిళా విభాగాధ్యక్షురాలు మర్యమ్ అజీమ్ నేతృత్వంలో కమ్యూనిటీకి చెందిన అనేకమంది వలంటీర్లు స్వచ్ఛందంగా రక్త దానం చేశారు. ఈ తరహా మానవతా మరియు శాంతి ప్రోత్సహక కార్యకలాపాలు అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ తరచుగా నిర్వహిస్తుందని తెలిపారు
అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఒక శాంతి స్థాపన కొరకై కృషి చేసే ముస్లిం సముదాయం, కమ్యూనిటీ నీ 1889లో హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ స్థాపించారని వివరించారు.ఈ కమ్యూనిటీ ప్రధాన కార్యాలయం పంజాబ్ రాష్ట్రంలోని ఖాదియాన్లో ఉందన్నారు. కమ్యూనిటీకి సంబంధించిన మానవ సేవ శాఖ 'హ్యూమానిటీ ఫస్ట్" ప్రపంచవ్యాప్తంగా ఆహారం, త్రాగునీరు, పునరావాసం మరియు విపత్తు సహాయ కార్యకలాపాలలో సేవలందిస్తోందని తెలిపారు.

# అర్జీలను స్వీకరించిన కలెక్టర్

ఆదిలాబాద్, : ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, ఆర్డీవో వినోద్ కుమార్ ఉన్నారు.

# చెట్టుకు ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ఆసిఫాబాద్, : తిర్యాణి మండలం కన్నెపల్లి ఎస్సీ కాలనీకి చెందిన మల్లేష్ అనే వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామ శివారులోని చెట్టుకు ఉరివేసుకున్న మల్లేష్ మృతదేహాన్ని స్థానికులు సోమవారం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మల్లేష్ గత కొన్ని రోజులుగా మానసికంగా బాధపడుతున్నట్టు తెలుస్తోంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# ఐదు దరఖాస్తులను స్వీకరించాం

బోథ్, : ప్రజావాణిలో ఐదు దరఖాస్తులను స్వీకరించామని స్థానిక తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఎంపీడీవో కుమార్ షరీఫ్ తెలిపారు. సోమవారం జన్నారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుండి వారి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణిని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో పాఠాలు చదివించిన కలెక్టర్



వేములవాడ, : తిప్పాపూర్ లోని ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో అన్ని పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న కోడిగుడ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు.

# గోశాలను తనిఖీ చేసిన కలెక్టర్

సిరిసిల్ల, : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి వారి (తిప్పాపురం) గోశాలను సోమవారం పరిశీలించారు. గతంలో కోడెలు మృతిచెందిన నేపథ్యంలో కలెక్టర్ గోశాలపై ప్రత్యేక దృష్టి సారించి, గోశాలలో నూతన సిబ్బందిని నియమించి అనునిత్యం పర్యవేక్షిస్తున్నారు. గోశాలలో అభివృద్ధి పనులను, కోడెలను అందిస్తున్న గ్రాసం వివరాలను అడిగి తెలుకున్నారు. వారి వెంట ఈవో రాధా బాయి, గోశాల సిబ్బంది ఉన్నారు.

# అధికార పార్టీ నేతలు సమాధానం చెప్పాలి

పెద్దపల్లి,: ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత సామాన్యుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని బీజేపీ సీనియర్ నేత ప్రతాప రామకృష్ణ అన్నారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ ప్రాంతంలో సోమవారం కూల్చివేతలు కొనసాగుతున్న తరుణంలో మీడియాతో మాట్లాడుతూ అక్కడ చూసుకుంటే హైదరాబాద్ కూల్చివేతలు, వేములవాడలో కనీస సమయం ఇవ్వకుండా కూల్చివేతలు చేస్తున్నారని పేర్కొన్నారు. రెండో బ్రిడ్జ్ పూర్తి చేయాలని కోరారు. అధికార పార్టీ నేతలు సమాధానం చెప్పాలన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన ఎంపీ

రామగుండం,: పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ సోమవారం పెద్దపల్లి పట్టణంలో అనారోగ్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గంగుల సంతోష్ ను ఆయన నివాసంలో పరామర్శించారు. సంతోష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎంపీ ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణం కోసం ఇళ్ల కూల్చివేతలు..

కోరుట్ల,: సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిధి తిప్పాపురంలో ఉద్రిక్తత నెలకొంది. వేములవాడ పట్టణంలోని మూలవాగుపై నిర్మిస్తున్న రెండో వంతెన ఇరువైపుల భూసేకరణ నిమిత్తం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశారు. తక్షణమే ఖాళీ చేయాలని తిప్పాపురం బస్టాండ్ ఎదురుగా ఉన్న ఇళ్లను అధికారులు కూల్చివేశారు. దాదాపు 30 మంది భూనిర్వాసితులకు ఎలాంటి పరిహారం ఇవ్వకుండానే తమ ఇళ్లు కూల్చివేస్తున్నారని బాధితులు ఆందోళన చేశారు.

# కల్తీకల్లు అరికట్టి దోషులను శిక్షించాలి

చొప్పదండి, : కల్తీ కల్లును అరికట్టాలని, దోషులను కఠినంగా శిక్షించాలని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బుర్ర పరశురామ్ గౌడ్ సోమవారం డిమాండ్ చేశారు. హైదరాబాదులో కల్తీ కల్లు తాగి నిరుపేదలు మరణించడం బాధాకరమన్నారు. రూ. 50 లక్షల చొప్పున నష్టపరిహారం బాధ్యుల నుంచి ఇప్పించాలని కోరారు. ఇటువంటి సంఘటనల వల్ల గీత కార్మికులపై, సక్రమంగా నడిపే కల్లు డిపోలపై చెడు ప్రభావం పడుతుందని అన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లెలో చిరుత పులి సంచారం

కరీంనగర్, : సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లిలో చిరుత పులి సంచారం. చిరుత పులి ఆనవాళ్లు గుర్తించిన అటవీశాఖ అధికారులు. రాత్రి సమయంలో పొలాల్లోకి వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని, పశువులు, గొర్రెలు, జంతువుల విషయాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సోమవారం అన్నారు. చిరుత పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.

# కల్లూరులో మార్నింగ్ వాక్ కార్యక్రమం



సత్తుపల్లి, : కల్లూరులో సోమవారం ఉదయం ఎమ్మెల్యే మట్టా రాగమయి మార్నింగ్ వాక్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అంబేద్కర్ కాలనీ నుంచి కప్పలబంధం రోడ్డు మీదుగా పుల్లయ్య బంజర, ఎల్లంకి ఎస్టేట్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టా దయానంద్ ఉన్నారు.

# లాడ్జిలో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

మధిర, : మధిర పట్టణంలోని నవయుగ లాడ్జిలో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు హైదరాబాద్ సిటీలోని యూసఫ్ గూడ ప్రాంతానికి చెందిన కత్తి బాబ్జిగా గుర్తించారు. ఘటనపై నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించగా, కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# విద్యుత్ తీగ తగిలి మహిళ మృతి

ఖమ్మం,: ఇంటిపై బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ తీగ తగిలి ఓ మహిళ మృతి చెందిన ఘటన సోమవారం ఖమ్మం రూరల్ మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. కస్నాతండాకు చెందిన ముత్తమ్మ ఇంటిపై బట్టలు ఆరేస్తుండగా పైన ఉన్న 11ఖఎ విద్యుత్ తీగ తగిలి షాక్ తో అక్కడికక్కడే మృతి చెందింది. ముత్తమ్మ మృతితో వారి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల కుటుంబాల్లో వెలుగులు

వైరా, : ఇందిరమ్మ ఇళ్ల పథకంతో రాష్ట్ర ప్రభుత్వం పేదల కుటుంబాల్లో వెలుగులు నింపిందని రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం కామేపల్లి మండలం బాసిత్ నగర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. సొంతిల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# గణనీయంగా తగ్గుతున్న గోదావరి నీటిమట్టం

భద్రాచలం, : భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం గణనీయంగా తగ్గుతుంది. రెండు రోజుల క్రిందట 41. 3 అడుగులకు చేరుకున్న గోదావరి నీటిమట్టం గణనీయంగా తగ్గుతూ.. సోమవారం ఉదయం 10 గంటలకు 24. 50 అడుగులుగా ఉందని అధికారులు తెలిపారు. అటు అవుట్ ఫ్లో 2, 81, 806 క్యూసెక్కులుగా ఉందని చెప్పారు. ఎగువ నుంచి తగ్గుముఖం పట్టడంతో నీటి ప్రవాహం తగ్గుతుందని పేర్కొన్నారు.

# నానో యూరియాతో సుస్థిర వ్యవసాయం



వర్ధన్నపేట,: ఏరువాక సాగుబడి అనే కార్యక్రమంలో భాగంగా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ అధిక యూరియా వాడటం వల్ల కలిగే దుష్ప్రభావాలు మరియు నత్రజని సంబంధిత నానో యూరియా ప్లస్ వాడటం వల్ల కలిగే లాభాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మవోయిస్టుల అత్మ రక్షణ ఫ్రంట్ పేరుతో కర పత్రాలు

ములుగు,: ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల్లో ప్రధాన కూడలిలో మావోయిస్టుల ఆత్మరక్షణ ప్రజా ఫ్రంట్ - తెలంగాణ పేరుతో సోమవారం వాల్ పోస్టర్లు వెదజల్లారు. సిద్ధాంతం కోసం అడవి పాలైన అన్నల్లారా, అక్కల్లారా మీరు నమ్మిన సిద్ధాంతం సామాన్యునికి అశాకిరణం ఎన్నడైంది? అడవిని వీడి ప్రజల్లోకి రండి ప్రజాస్వామ్య గొంతుక కండి! ఆయుధాలు మనకొద్దు - ప్రజామోద మార్గమే మనకు ముద్దు, ఆయుధాలు వీడండి-జనజీవనస్రవంతిలోకి రండి! అంటూ కర పత్రాలు వెలసాయి.

# కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి

సంగారెడ్డి, : సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజారాణి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో కలెక్టరేట్కు తరలివచ్చారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# గాంధీభవన్‌లో అందోల్ నియోజకవర్గ నాయకుల సమావేశం



ఆందోల్,: అందోల్ నియోజకవర్గ సమన్వయ కర్తలు పీసీసీ అధ్యక్షులతో సోమవారం గాంధీ భవన్ లో సమావేశం నిర్వహించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను 100% కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని, దానికి ప్రణాళికలను సిద్ధం చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకుపోవాలని, తదితర అంశాల గురించి చర్చించారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగాలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

నర్సాపూర్,: సంగారెడ్డి సమగ్ర శిక్ష కార్యాలయంలో కస్తూరిబా ఉద్యోగాల కోసం 1: 1 సర్టిఫికెట్ వెరిఫికేషన్ సోమవారం నిర్వహించారు.

జిల్లా బాలికల అభివృద్ధి అధికారి సుప్రియ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 11 మంది నూతన సిబ్బందిని కస్తూర్బా పాఠశాలలో నియమించినట్లు ఆమె తెలిపారు. డిఈఓ సమక్షంలో వీరికి నియామక పత్రాలను అందిస్తామని పేర్కొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా

మెదక్, : కల్లుగీతా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కల్లుగీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిరాహార దీక్ష నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ తాటి చెట్టు నుంచి కింద పడిన కార్మికులకు ఎక్స్ గ్రేషియా ఇప్పటివరకు చెల్లించలేదని విమర్శించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.

# ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

దేవరకొండ,: దేవరకొండ మండల పరిధిలోని ముదిగొండ ఆశ్రమ పాఠశాలలో సోమవారం ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. 20 మందికి పైగా విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిన్న సాయంత్రం బొబ్బర్లు, రాత్రి చికెన్ భోజనం, ఉదయం పులిహోర తిన్న విద్యార్థులు కడుపునొప్పి, వాంతులతో ఇబ్బందులు పడుతుండటంతో పాఠశాల సిబ్బంది విద్యార్థులను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉంది.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని పురుగుల మందు డబ్బాతో ధర్నా

నల్లగొండ, : ఇందిరమ్మ ఇల్లు రాలేదని పురుగుల మందు డబ్బాతో ఓ వ్యక్తి రోడ్డుపై నిరసన వ్యక్తం చేశాడు. ఈ ఘటన నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లు రాలేదని రోడ్డుకు అడ్డంగా పురుగుల మందు డబ్బాతో బాధితుడు ధర్నా చేపట్టాడు. దీంతో రోడ్డుకి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

కోదాడ, : కోదాడ పట్టణ పోలీసులు తిరుమలగిరిలో సీఎం సభను దృష్టిలో ఉంచు కొని ముందస్తుగా బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీం మాట్లాడుతూ అక్రమ అరెస్టు లను ఖండిస్తూన్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్ల సుందర్ బాబు, పిట్టల భాగ్యమ్మ, మేదర లలిత, శ్రీనివాస్, లింగయ్య, మల్లయ్య గౌడ్ ఉన్నారు.

# జాతీయ ఉత్తమ టీచర్లకు దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్, : నిజామాబాద్ జిల్లాలోని పాఠశాలల్లో విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయినిల నుంచి 2025వ సంవత్సరానికి గాను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పురస్కారం ఎంపిక కొరకు మానవ వనరుల మంత్రిత్వ శాఖ, ఢిల్లీ ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో ఆశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మగ్గిడి ఎత్తిపోతల పథకంకు నిధులు మంజూరు చేయాలని వినతి

ఆర్మూర్, : ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ వినయ్ రెడ్డిని ఆర్మూర్ మండలం మగ్గిడి గ్రామానికి చెందిన మగ్గిడి ఎత్తిపోతల కమిటీ చైర్మన్ నాగరాజు, వైస్ చైర్మన్ తౌడుశెట్టి సుమన్, కమిటీ సభ్యులు అశోక్, భూమారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మగ్గిడి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర మందిరం నుంచి ఎత్తిపోతల పథకం భవనం వరకు ప్రస్తుతం మట్టి రోడ్డు భారీ వాహనాలు వచ్చినప్పుడు ఇబ్బందికరంగా మారుతుండడంతో బీటీ రోడ్డుగా చేయడానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించగలరని వినతి పత్రాన్ని అందించారు.

# నిజామాబాద్ అర్బన్

నిజామాబాద్ అర్బన్, : తమ సంఘ భవనంలో ఉన్న పోలీస్ స్టేషన్ ను వెంటనే ఖాళీ చెయ్యాలంటూ ముప్కాల్ మండల గంగపుత్రులు మూకుమ్మడిగా సోమవారం నిజామాబాద్ వచ్చి ప్రజావాణిలో ఉన్న కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. ముప్కాల్ మండలం ఏర్పాటు అయ్యాక తాత్కాలిక అవసరాల కోసం తమ సంఘంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి ఇచ్చామని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఖాళీ చేయడం లేదని గంగపుత్రుల సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

నిజామాబాద్ రూరల్, : నిజామాబాద్ కు చెందిన కారు బాన్సువాడ వైపు వెళ్తుండగా మార్గం మధ్యలో నెమ్లి వద్ద కారు లారీని అధిగమించి ముందు ఉన్న బస్సును ఢీ కొట్టింది. దీనితో వెనుక ఉన్న లారీ అదుపుతప్పి కారును ఢీ కొట్టింది. దీనితో కారులోని వ్యక్తులు లారీ డ్రైవర్ పై దాడి చేశారు. ఈ ఘటనతో రోడ్డుపై రాకపోకలు నిలిచిపోవడంతో ఎస్సై రాఘవేంద్ర ఘటన స్థలికి చేరుకుని రాకపోకలకు అంతరాయంలేకుండా చేశారు.

# ఆసుపత్రిలో రోగిపై అత్యాచారయత్నం

సికింద్రాబాద్, : హైదరాబాద్ విద్యానగర్‌లోని ఆంధ్ర మహిళా సభ ఆసుపత్రిలో అమానవీయ ఘటన జరిగింది. చికిత్స కోసం వచ్చిన ఓ మహిళ పట్ల వార్డ్ బాయ్ అసభ్యంగా ప్రవర్తించాడు. అత్యాచారయత్నం చేయడంతో భయాందోళనకు గురైన బాధితురాలు కేకలు వేసింది. దీంతో సిబ్బంది, రోగి బంధువులు అప్రమత్తమై అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బాధితురాలి కుటుంబం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నల్లకుంట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మద్యం మత్తులో రెచ్చిపోయిన పోకిరీలు

ఉప్పల్, : ఉప్పల్ రింగ్ రోడ్డుపై మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తులు హల్‌చల్ చేశారు. ట్రాఫిక్ జామ్ సమయంలో రాత్రి ఓ క్యాబ్ డ్రైవర్ హారన్ కొట్టగా.. వారు రెచ్చిపోయి గొడవకు దిగారు. కింద నుంచి డోరు తీసి క్యాబ్‌లో ఉన్న ఐటీ ఉద్యోగులపై దాడికి ప్రయత్నించారు. బాధితులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోకిరీలు పరారయ్యారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# అమ్మవారి ఆలయంలో బోనాల జాతర




నాంపల్లి, : నాంపల్లి కోర్టు ఆవరణలోని అమ్మవారి ఆలయంలో సోమవారం బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ రవి కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సంధ్యారాణి, సుజాత, సురేఖ, శారద, స్రవంతి, పద్మావతి, భవిత, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పేటలో 20, 21న పెద్ద ఎత్తున బోనాల జాతర

అంబర్‌పేట,: అంబర్ పేట్ న్యూ పటేల్ నగర్లోని బిజిలి మహంకాళి నల్ల పోచమ్మ దేవాలయంలో ఈనెల 20, 21వ తేదీలలో పెద్ద ఎత్తున బోనాల జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్ తెలిపారు. ఈసారి కూడా బోనాల జాతరకు భారీగా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనే ఈ జాతరలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# సీపీ కీలక వ్యాఖ్యలు.. మరింత బలంగా టాస్క్ ఫోర్స్

మెహదీపట్నం,: హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీపీ సివి ఆనంద్ కీలక నిర్ణయం తీసుకున్నారు. టాస్క్ ఫోర్స్ విభాగాన్ని మరింత బలోపేతం చేశారు. ఇందులో భాగంగా పునఃవ్యవస్థికరించి డీసీపీతో పాటు మరో ఇద్దరు అదనపు డీసీపీలను నియమించారు. సీనియర్ అధికారి మహ్మద్ ఇక్బాల్ సిద్దిఖికి అదనపు డీసీపీ బాధ్యతలు అప్పగించి బెస్ట్, సౌత్ వెస్ట్ జోన్లను అప్పగించారు. ఈ నిర్ణయంతో టాస్క్ ఫోర్స్ మరింత సమర్థవంతంగా పని చేయనుంది.

# అరగంట సిఇవో తో భేటీ,“6”అంశాలపై చర్చ:ఎమ్మెల్యే



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతూ, బోర్డు అధికారులతో నిత్యం భేటీ అయితు డెవలప్మెంట్ వైపు అడుగులు వేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్.తెలంగాణ సర్కార్ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం రక్షణ మంత్రిత్వ శాఖ “303కోట్ల,62 లక్షల రూపాయలు అందజేసిన విషయం విదితమే!కానీ ఆ నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన 303.62 కోట్ల రూపాయలు కంటోన్మెంట్ ప్రజలకే చెందే విధంగా ఎంఓడి సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఖాతాలో జమ చేయడంతో స్థానిక పాలకులు “303”కోట్ల నామస్మరణం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్ తో ప్రత్యేకంగా నిన్న సోమవారం ఉదయం భేటీ అయ్యి నియోజకవర్గంలోని పలు సమస్యల పై చర్చించారు.ఈ నేపథ్యంలో పలు అంశాలను ఎమ్మెల్యే సీఈఓ దృష్టికి తీసుకువచ్చారు.ప్రధానంగా “పికెట్ నాల,ప్యాట్నీ నాలా, హాస్మత్ పేట నాలకు”303” కోట్ల రూపాయల వ్యయం ఎలా అయితే ఖర్చు చేస్తున్నారో అదే విధంగా మర్రి రాంరెడ్డి కాలనీలో కూడా ఆ నిధులతోనే భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలని, ఎందుకు అంటే వర్షాకాలంలో ఎగువ ప్రాంతం నుండి వచ్చే నీటితో ముంపునకు గురవుతున్న తరుణంలో అక్కడ స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే 303.62 కోట్ల రూపాయలలో ఈ నాలా విస్తరణ పనులు చేర్చి ముంపు ప్రాంతాలకు విముక్తి కలిగించాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ సిఇవో కి సూచించారు.మూడు నెలల క్రితం దోబీ ఘాట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో సర్కార్ “53 :40 లక్షల రూపాయలు విడుదల చేసిన సంగతి తెలిసిందే! కానీ తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీకి ఇప్పటి వరకు కంటోన్మెంట్ నుండి పనులు ప్రారంభించాలని ఎటు వంటి లేఖ స్పోర్ట్స్ అథారిటీ అధికారులకు పంపకపోవడం పట్ల అధికారులను వివరణ కోరారు.(ప్రత్యక అభివృద్ధి నిధులు) స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి చేసే అభివృద్ధి పనుల విషయంలో కంటోన్మెంట్ బోర్డు (అభ్యతర పత్రం)ఎన్ఓసి విధానాన్ని సడలించాలి,పాత విధానంతో పనులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కోరారు.కంటోన్మెంట్ నియోజకవర్గంలో వెటర్నరీ హాస్పిటల్ లేనందున ప్రజలు చాలా ఇబ్బందులకు ఎదురౌతున్న విషయం తెలిసిందే! సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ప్రజలు అహ్లాదకరమైన వాతావరణంలో ఉంటారు, అలాగే హెూమ్లీ జంతువులను ఇండ్లల్లో పెంచుకోవడం వారికి ఆనందం, అలాంటి వారు స్థానికంగా వెయ్యిలల్లో కుటుంబాలు ఉన్నాయి. అందుకనే ఒక వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని సీఈవో ను ఆయన కోరారు. అదిగాక ఎమ్మెల్యే శ్రీ గణేష్ సిఇవో మధుకర్ నాయక్ తో మాట్లాడుతూ బోర్డుకు ప్రత్యేకంగా విడుదల చేసిన “303”,62 లక్షల రూపాయలు ప్రతి రూపాయి బోర్డు ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఖర్చు చేయాలని, అలాగే ఒక్క పైసా కూడా దుర్వినియోగం కాకుడదన్నారు.

# కమీషనర్ వీరారెడ్డి సహకారంతో

# అక్రమ నిర్మాణాలు

- పోచారం మునిసిపల్ లో అనుమతులు రెండు అంతస్తులు అక్రమంగా నాలుగు అంతస్తులు
- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలకు అధికారుల వాటా ఎంత.?
- అధికారుల సహకారంతో అక్రమ బహుళ అంతస్తులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు
- పోచారం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు ఎక్కువ సక్రమ నిర్మాణాలు తక్కువ
- చర్యలకు కాలయాపన చేస్తున్న మున్సిపల్ అధికారులు చేయడంలో ఆంతర్యమేంటి.?



ఘట్కేసర్ ( ప్రశ్న న్యూస్) పోచారం మున్సిపల్ పరిధిలో అనుమతులు తీసుకున్నది రెండు అంతస్తులు అక్రమంగా కడుతున్నది బహుళ అంతస్తులు నాలుగు ఈ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులు చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు అని స్థానికులు ఆరోపించారు. వివరాల్లోకి వెళితే పోచారం మున్సిపాలిటీలో అక్రమంగా పుట్టగొడుగుల వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు దానికి సహకరిస్తున్న స్థానిక మున్సిపల్ అధికారులని స్థానికులు పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు. ప్రభుత్వానికి రావలసిన కోట్లాది రూపాయలు అధికారుల చేతివాటంతో అధికారుల జేబుల్లోకి వెళుతుండడం వాళ్ళ పనికి నిదర్శనం, జీతభత్యాలు ప్రజలవి అక్రమ సొమ్ము వాళ్ల జేబులోకి వెళు తుండడం స్థానికులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇలాంటి అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇలాంటి అధికారుల వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు కాకుండా అక్రమ ఆస్తులు సంపాదించుకునే పనిలో అధికారులు ఉన్నారని పనితీరులో మార్పులు వచ్చాయని ఇలాంటి అధికారులను ఉపేక్షించినట్లయితే ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి పడే అవకాశం ఉందా అని ఇలాంటి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని తగిన విధంగా ప్రభుత్వ ఆదాయానికి న్యాయం చేయాలని స్థానికులు కోరారు. పోచారం మున్సిపాలిటీలో ఇలాంటి అక్రమ నిర్మాణాలకు అధికారులు పెద్దపీట వేస్తున్నారని అక్రమంగా పెద్ద మొత్తంలో సంపాదించే, సంపాదించుకునే అవకాశం ఉంటుందని అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తూ పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుంటున్నారని చర్యలు మాత్రం తీసుకోవడం లేదని నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటూ అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తూ వాళ్ల అక్రమ సంపాదనాలను రోజురోజుకు పెంచుకుంటూ పోతున్నారని స్థానికులు తెలిపారు. పోచారం మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నారా లేదా అన్న అనుమానం వస్తుందని, అక్రమ నిర్మాణాల పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కోసమేర్పు అని స్థానికులు అన్నారు. ఇక్కడ ఉన్నటువంటి టౌన్ ప్లానింగ్ అధికారులు సంపాదన మూడు పువ్వులు ఆరుకాయలుగా విరిజల్లుతుందని ఇలాంటి అధికారులు ఉన్న మున్సిపాలిటీకి పెద్ద మొత్తంలో గండిపడుతుందని ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లుతుందని ఇలాంటి అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులను చూస్తేనే అర్థమవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీల చట్టాలను ఉల్లంఘిస్తూ రోజురోజుకీ అక్రమ నిర్మాణాలకు పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుంటూ సహకరిస్తున్నారని ఈ మున్సిపాలిటీలో ఉన్న భూమి మంచి రేటు పలుకుతుందని అలాంటి భూమిని భవన నిర్మాణదారులు కొని అనుమతులు రెండు తీసుకొని బహుళ అంతస్తులు నాలుగు కట్టుకునే వెసులుబాటు అక్రమ నిర్మాణదారులకు అధికారులు సహకరిస్తున్నారని ఇలాంటి అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లుతుందని ఇక్కడ వచ్చిన అధికారులు కోట్లల్లో సంపాదించుకొని వెళు న్నారని వాళ్ళ ఆస్తులు చూస్తే అర్థమవుతుందని స్థానికులు తెలిపారు. ఈ అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాలి.







## సమస్య తెలిసి సాయమై వచ్చిన మంత్రి సీతక్క





**ములుగు (ప్రశ్న న్యూస్)** ములుగు జిల్లా తాడ్వాయి మండలం ఊరట్టం (మేడారం) గ్రామానికి చెందిన గజ్జెల రవి స్వాతి దంపతుల కుమారుడు శ్రీరామ్ ఇటీవల కిడ్నీ, లివర్ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడుమెరుగైన వైద్యం కోసం లక్షల్లో నగదు అవసరం అవుతుండడంతో శ్రీరామ్ తల్లి స్వాతి దాతల సాయం కోరింది.ఈ విషయం వాట్సాప్ ద్వారా తెలిసిన రాష్ట్ర మంత్రి సీతక్క శ్రీరామ్ కు అవసరమైన వైద్యం వ్యక్తిగతంగా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.కాగా చిన్నారి శ్రీరామ్ ఇప్పటికే ఎంజీఎం లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో సీతక్క పిఏ సంతోష్ చిన్నారి శ్రీరామ్ ను మరిన్ని వైద్య పరీక్షల కోసం హనుమకొండ లోని గ్రావిడ్ హెూమ్ పిల్లల ఆస్పత్రి డా ప్రదీప్ వద్దకు తీసుకోని వెళ్లి మరిన్ని వైద్య పరీక్షలు చేయించారు. వైద్య పరీక్ష అనంతరం వైద్యులు చిన్నారి శ్రీరామ్ కి పిత్తాశయంలో మూడు రాళ్లు, సికెల్ సెల్ ఎనీమియా (రెండు మూడు నెలలకు ఒకసారి రక్తం తగ్గిపోవడం) అనే అరుదైన వ్యాధి ఉందని వైద్యులు గుర్తించారు.ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క వైద్యులు, మరియు బాధితులతో వీడియో కాల్ మాట్లాడారు.అనంతరం మంత్రి సీతక్క చిన్నారి శ్రీరామ్ కు అవసరమైన ఉన్నత వైద్యం హైదరాబాద్ లో అందిస్తామని హామీ ఇచ్చారు.తనతో పాటు తన సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటూ అవసరమైన సాయం అందిస్తామని, వైద్యానికి, ఇతర అవసరాలకు సాయం అందిస్తానని భరోసానిచ్చారు.చిన్నారి శ్రీరామ్ తో సైతం మంత్రి సీతక్క మాట్లాడారు నేను ఉన్నా నువ్వు కోలుకుంటావు, బాగా చదువుకోవాలి, మీ ఇల్లు ఎక్కడ, అమ్మానాన్న ఎవరు అని పలు కుశల ప్రశ్నలు అడిగారు. సోమవారం ఉదయం చిన్నారి శ్రీరామ్ ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తీసుకొని రావాలని తన సిబ్బంది కి మంత్రి సీతక్క సూచించారు.

## నాగారం ప్రభుత్వ పాఠశాలకు

# కొల్లి ఫౌండేషన్ చేయూత

**- 50 వేలతో నోటు పుస్తకాల పంపిణీ, వంట షెడ్డు నిర్మాణం**



పాల్వంచ (ప్రశ్న న్యూస్) సమాజంలో మనిషి మనుగడ కొనసాగాలంటే అది చదువుతోటే సాధ్యమని విలువలతో కూడిన చదువు వ్యక్తి యొక్క సంస్కారాన్ని నేర్పుతుందని, ఉన్నతమైన విద్య ఉపాధి మార్గాలు చూపుతుందని అందుకు అనుగుణంగా అందరూ చదవాలి అందరూ ఎదగాలి అనే నినాదంతో కొల్లి ఫౌండేషన్ సమాజంలో నిత్యం సహకారం అందిస్తూ ప్రతిభగల విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని అందుకు నిత్యం సిద్ధంగా ఉన్నామని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి పేర్కొన్నారు. సోమవారం భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని నాగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ 30 వేల ఖరీదైన వంటషెడ్ నిర్మాణానికి కావలసిన నిధులు, మండల పరిషత్ విద్యార్థులకు రూ 20 వేలతో నోటు పుస్తకాలు కొల్లి ఫౌండేషన్ ద్వారా వితరణగా అందజేశారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పన చౌదరి విద్యార్థులతో మమేకమై తాను కూడా ఎంతో కష్టపడి చదువుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలిచానని అందుకు అనుగుణంగా విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉంటేనే సమాజం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల మధ్యాహ్న భోజన సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్, సామాజిక సేవకులు ఉపేందర్ నాయక్ మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ వర్గం, మధ్యాహ్న భోజన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేట దొంగతనం కేసును

# చేధించిన పోలీసులు

**తిరుపతి** నాయుడుపేటలో భారీ దొంగతనం కేసును ఛేదించామని చిత్తూరు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు వెల్లడించారు. గంగినేని హరీంద్ర ఇంట్లో 52 సవర్ల బంగారును దుండగులు దొంగిలించారు. దానిపై నాయుడు పేట పోలీసులు కేసు నమోదు చేసి ఛేదించారని అన్నారు. వారం రోజుల్లో నిందితుడు చందక మణికంఠ అరెస్టు చేశాం . నిందితుడి వద్ద నుండి దొంగ సొత్తు స్వాధీనం చేసుకున్నాం. ఈ ఏడాది నాయుడుపేటలో చేసిన 4 దొంగతనాలని నిందితుడు అంగీకరించాడు. చందక మణికంఠపై ఇప్పటికే 14 కేసులు నమోదు అయ్యాయి. విశాఖ, తడ, శ్రీ సిటీ, వరదయపాలెం పీఎస్ లో కేసులున్నాయని అయన అన్నారు.

## రెడ్లలో పేద విద్యార్థులకు

# ఆర్థిక సహాయాన్ని అందిద్దాం

**- రెడ్ల ఐక్యవేదిక పిలుపు**

**బ్రహ్మంగారిమఠం** రెడ్లలో చాలామంది కటిక పేదలు ఉన్నారని అటువంటి పేదల పిల్లలకు హార్దిక సహాయం అందించాల్సిన అవసరం రెడ్ల ఐక్యవేదికపై ఎంతైనా ఉందని అటువంటి పేద విద్యార్థులకు హార్దిక సహాయాన్ని అందిద్దామని సంయుక్తంగా రెడ్ల ఐక్యవేదిక సదస్సులో సభ్యులు పిలుపునిచ్చారు.నెల్లూరు, శాంతినగర్, నిర్మల సౌధలో రెడ్లఐక్యవేదికసమావేశం జరిగినది. ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి రెడ్ల ఐక్యవేదిక సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అనేక మంది వ్యక్తులు ఉపన్యసించడం జరిగినది ఈ సందర్భంగా మహిళా కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి కవిత రెడ్డి గారి సహకారంతో విద్యార్థిని పిచ్చుల అనిత, డీకే డబ్ల్యూ కాలేజ్, ఇంటర్మీడియట్లో 958/1000 టాపర్ గా వచ్చిన సందర్భంగా ప్రోత్సాహక బహుమతిగా 5000 నగదును, డీకే డబ్ల్యూ లెక్చరర్ సుబ్బారెడ్డి గారు 3000 రూపాయలు మరియు వెందోటి ధనుంజయ రెడ్డి గారు 2000 రూపాయలు కలిపి మొత్తం 10,000 చెక్కు రూపంలో విద్యార్థిని అనితకి అందించారు. అలాగే డీకే డబ్ల్యూ కాలేజీ బల్లలల - రిపేరు కు ప్రిన్సిపాల్ రమణారెడ్డి సహాయంకోరగ శ్రీ మేడా హరినారాయణ రెడ్డి( 25వేలు), శ్రీ బొమ్మా సతీష్ రెడ్డి (10వేలు), శ్రీ మొచర్ల సుధాకర్ రెడ్డి (10వేలు), యద్దల రామచంద్రా రెడ్డి (5వేలు) గార్లు బల్లలకు సహాయం చేయడం జరిగింది. అలాగే ఈ నెలలో పుట్టిన కృపాకర్ రెడ్డి, మేడా హరినారాయణ రెడ్డి, కల్లూరు రమణారెడ్డి, శ్యామల నరసింహ రెడ్డి మరియు లాయర్ సృజనా రెడ్డి వారందరితో కేక్ కటింగ్ చేయడము జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నిర్మల నరసింహారెడ్డి. కార్యదర్శి గుండాల ప్రతాపరెడ్డి, గౌరవాధ్యక్షులు కాటంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు ధనుంజయ రెడ్డి, ఉపాధ్యక్షులు హైటెక్ రమణారెడ్డి గారు, కమిటీ సభ్యులు బూదూరు మల్లికార్జున్ రెడ్డి, దేవళ్ళ కృపాకర్ రెడ్డి, మోచర్ల సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి , కల్లూరు రమణారెడ్డి, మహిళా సభ్యులు సుజాత రెడ్డి, రాజేశ్వరి రెడ్డి, సృజన రెడ్డి పాల్గొన్నారు

## స్కేటింగ్‌లో ప్రతిభ చాటుతున్న
# నారాయణ విద్యార్థి



**తార్నాక(ప్రశ్న న్యూస్)** తార్నాక నారాయణ పాఠశాలలోని దర్శనం సాయి ప్రణవ్ పదవ తరగతి చదువుతూ అటు చదువులో ఇటు క్రీడారంగంలోకూడా ముందంజలో ఉన్నాడు. హైదరాబాద్ డిస్ట్రిక్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 ఆధ్వర్యంలో బోరంపేట్లో నిర్వహించిన 68 వ ఎస్టీఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ లెవల్ స్కేటింగ్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. జాతీయ స్థాయిలో పాల్గొనడానికి ఎన్నిక అయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సాయి ప్రణవ్ అభినందించింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం జిఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం బాల పరమేశ్వరావు, ప్రిన్సిపాల్ పర్వీన్ మాట్లాడుతూ సాయి ప్రణవ్ భవిష్యత్తులో ఇంకా ఇలాంటివి ఎన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. నారాయణ విద్యాసంస్థల తరపున నగదు బహుమతి అందించారు.ఆర్ అండ్ డి హెడ్ మనోహర్ కో-ఆర్డినేటర్. ఆజాద్ , పి ఈ టి నరేష్, ఏ ఓ మహేందర్, విద్యార్థి తల్లిదండ్రులుపాల్గొన్నారు.

## మాజీ సైనికుల ఆధ్వర్యంలో వన మహోత్సవం

**- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు**




**నాచారం(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని మహోద్యమంలా తీసుకొని ముందుకు వెళ్ళాలని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

మాజీ సైనికులు మరియు ఎస్ ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించే వన మహోత్సవం పోస్టర్ ను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా కలిసి రావాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు ఒకటి నుండి 15 వరకు గ్రేటర్ హైదరాబాద్ 150 డివిజన్ లలో 50వేల మంది మాజీ సైనికులు పాల్గొని 79 వేల మొక్కలు నాటుతున్నట్లు మాజీ సైనికుల తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి తెలిపారు. వన మహోత్సవంలో భాగస్వాములైతున్న మాజీ సైనికులను మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు పాల్గొన్నారు.

## లాలాపేట పోచమ్మ ఆలయాన్ని
# సందర్శించిన డిసిపి



**తార్నాక (ప్రశ్న న్యూస్)** బోనాల పండుగను పురస్కరించుకొని లాలాపేటలోని పోచమ్మ ఆలయాన్ని ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి, అడిషనల్ డిసిపి నర్సయ్య, ఏసిపి శశాంక్ రెడ్డి, లాలాగూడా ఇన్స్పెక్టర్ రఘుబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ఆలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని డీసీపీ అధికారులకు సూచించారు.

## గ్రామంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం మన్నసముద్రం గ్రామం బూత్ నంబర్ 218 లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశం మేరకు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి సంవత్సరం రోజుల కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తూ కరపత్రాలను నాయకులతో కలిసి పంపిణీ చేసిన రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు సదా శంకర్ నాయుడు బూత్ కన్వీనర్ కె మోహన్ రెడ్డి పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి వెంకటేష్ రెడ్డి నారాయణ శెట్టి సుబ్రహ్మణ్యం రెడ్డి తులసి రామ్ నాగరాజా యాదవ్ సుబ్రహ్మణ్యం సతీష్ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# హెూదా పేర్ల మార్పుతో ఆనందోత్సవాల్లో నర్సింగ్ సిబ్బంది

**- టీజీయంఈయూ ఆధ్వర్యంలో ఈఎస్ఐ ఆస్పత్రిలో ఘనంగా సంబరాలు**





నాచారం (ప్రశ్న న్యూస్) వైద్యశాఖలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకొని రోగులకు సేవలందించే గురుతర భాధ్యతను నిర్వర్థిస్తున్న నర్సింగ్ సిబ్బంది హెూదాల పేర్లను నర్సింగ్ ఆఫీసర్లుగా మార్పుచేసిన సందర్భంగా నర్సింగ్ సిబ్బందిలో అనందోత్సవాలు వెల్లివిరిసాయి. ఈ నేపద్యంలో నాచారంలోని ఈఎస్ఐ ఆస్పత్రిలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. రాష్ట్రంలోని భీమా వైద్య సేవల విభాగంలో (ఈఎస్ఐ ఆస్పత్రులు) పనిచేస్తున్న నర్సిగ్ సిబ్బంది హెూదా పేర్లను మార్చుతు కార్మికశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిషోర్ గత శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఇక మీదట స్టాఫ్ నర్సులను నర్సింగ్ అధికారులుగా, హెడ్‌నర్సులను సీనియర్ నర్సింగ్ అధికారులుగా, నర్సింగ్ సూపరింటెండెంట్ (గ్రేడ్-2) హెూదాను డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ లుగా, నర్సింగ్ సూపరింటెండెంట్ (గ్రేడ్-1) హెూదాను చీఫ్ నర్సింగ్ అధికారులుగా పిలువనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వేణు కుమార్ మాట్లాడుతు ఈ వేడుకలు రెండు సంవత్సరాల పాటు(2023 - 2025)చేసిన సుదీర్గ పోరాటంతో సాధించుకున్న విజయనికి సాంకేతమని తెలిపారు. ఈ సందర్భంగా పేరుమారిన అన్ని హెూదాల నర్సింగ్ సిబ్బందిని అభినందిస్తు, ఇందుకు అనుకూలంగా స్పందించి నర్సింగ్ సిబ్బంది హెూదా పేర్లలో మార్పుచేసిన ప్రభుత్వ నిర్ణయానికి, సహకరించిన ఉన్నతాధికారులకు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్లు (గ్రేడ్ 1) ప్రీతి, గ్రేస్, తోపాటు సౌందర్య, భాగ్య, అరుణ, జమీమా, అంజని, రఘు, ధనరామ్, సంతోష్, రెగ్యులర్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను చైతన్య పరిచేల బహుజనగణమన

**- హైకోర్టు చివాట్లతోనే స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని( ప్రశ్న న్యూస్)** జూలూరు గౌరీ శంకర్ రచించిన బహుజనగణమన పుస్తకం బీసీలను చైతన్య పరిచేల ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. జూలూరు గౌరీ శంకర్ రచించిన బహుజనగణమన అనే పుస్తకాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంథని పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం యువకులు కంప్యూటర్ యుగంలో జీవిస్తున్నారని భారత దేశం మౌళిక సిద్ధాంతాలు కూడ తెలియకుండా కేవలం చదువు, ఉద్యోగం కోసం మాత్రమే తాపత్రేయ పడుతున్నారన్నారు. దీన్ని వల్ల దేశంలో కులాలు, మతాలు ఏ విధంగా నడుస్తున్నాయో తెలియకుండా పోతున్నదని దీనిని అసరా చేసుకునే కొంత మంది మోసం చేసిన వాళ్లే మోసం చేయడడానికి సిద్ధంగా ఉంటున్నారన్నారు. దీనికి నిలువెత్తు నిదర్శనమే మంథని నియోజకవర్గమేనన్నారు. నేటి సమాజంలో బీసీ పరిస్థితులు, దక్కాల్సిన గౌరవం, చట్ట సభలో వారి వాటా వంటి వాటిపై బీసీలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించే విధంగా గౌరీ శంకర్ బహుజనగణమన అనే అద్భుతమైన పుస్తకాన్ని రచించారన్నారు. ఈ పుస్తకంలో చట్ట సభలకు పెద్ద కులాలు.. బహిరంగ సభలకు బీసీ కులాలు.. ఇంకా ఇది చెల్లదు.. గాక చెల్లదు.. అనే గొప్ప విషయాలను పొందుపర్చారన్నారు. బీసీ కమీషన్ మెంబర్‌గా, కవిగా, రచయితగా బహుజనుల కోసం అనేక విధాలుగా కృషి చేస్తున్నటువంటి గొప్ప వ్యక్తి జూలురు గౌరీ శంకర్ అని పుట్ట మధూకర్ కొనియాడారు. లక్షల రూపాయలు ఖర్చు పెట్టి బీసీలను చైతన్య వంతులను చేసేందుకు పుస్తకాన్ని రచించిన గౌరీ శంకర్ బహుజనగణమన పుస్తకాన్ని ప్రతీ ఒక్కరు చదవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకపోవడంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హైకోర్టు చివాట్లు పెట్టడం వల్లనే హడావుడిగా ఎన్నికలను నిర్వహించేందుకు సిద్ధమవుతుందన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం జీవోలు, ఆర్డినేన్స్?ల పేరుతో మోసం చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో నడుస్తున్న తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో మళ్లీ అవలీలగా మోసం చేసేందుకు సిద్ధమవుతున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఎంబీసీ, మున్నూరు కాపు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలవుతున్నా వాటి గురించే పట్టించుకోవడం లేదని విమర్శించారు.

## గొర్రెలు చోరీ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు : కొక్కు దేవేందర్ యాదవ్ విజ్ఞప్తి**



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని కొదురుపాక గ్రామంలో జరిగిన గొర్రెల చోరీ ఘటనపై జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను సోమవారం కలుసుకున్న ఆయన, సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ, "చోరీకి పాల్పడిన నిందితులను వెంటనే పట్టుకొని శిక్షించాలి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకోవాలి," అని విజ్ఞప్తి చేశారు.కొదురుపాకకు చెందిన పెంజర్ల తిరుపతికి చెందిన 21 గొర్రెలు, మల్యాల బాలయ్యకు చెందిన 10 గొర్రెలు, ఎల్లయ్యకు చెందిన 07 గొర్రెలు గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు సమాచారం.ఈ ఘటనపై పోలీసు అధికారులు తక్షణమే స్పందించి దర్యాప్తు చేపట్టాలని, బాధిత యాదవులకు న్యాయం చేయాలని దేవేందర్ యాదవ్ కోరారు. ఈ పర్యటనలో రాష్ట్ర నాయకులు వీరవేణి మల్లేష్ యాదవ్ తదితరులు ఆయనతో పాటు ఉన్నారు.

## మీ ఊరిలోనే నిలబడి నీ ఊరు రాత మారుస్తావో

**- ఓటు అమ్ముకొని, పూట గడుపుకుంటావో నువ్వే తేల్చుకో**

**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** ఎవరో వస్తారని ఏదో తెస్తారని ఆశ పడి మోస పోకుమ నిజం మారిచి నిదుర పోకుమా అని అనుకుంటున్నారు.అంతెందుకు మనకు గుర్తు తెలియని వ్యక్తి ఎవరైనా కలిస్తే పది రూపాయలు చాయ్ తాగిపియలేరూ కాని గ్రామపంచాయతీ, స్థానిక ఎన్నికలు వస్తున్న సమయంలో నువ్వు ఓటు వేయాలని కొంత డబ్బు, మద్యం, మంసం ఇస్తుంటారు ఎందుకు.? ఇస్తుంటాడు మీరు ఓటేయాలని అదే మరి ఇంతకుముందు ఎందుకు ఇవ్వలేదు ఇప్పుడే ఎందుకు ఇస్తున్నావు అంటూ అడగాలి అసలు ఏం చేస్తానని ఎన్నికల్లో పోటీ చేస్తున్నావని అడిగి ఓటేస్తే బాగుంటుంది. డబ్బులు తీసుకోకండి మద్యం, మాంసంకు అమ్ముడుపోవద్దు, ఆలోచించి ఓటు వేయండి.




## నాల కవర్ లేక హైరానా,అయన ఎంట్రీతో ఖేల్ ఖతం



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో ఉన్న సిండికేట్ బ్యాంక్ కాలనీలో సాయి పద్మజ అవెన్యూ అపార్ట్మెంట్ గేటు వద్ద మ్యాన్ హెూల్ కవర్ లేక గత కొంత కాలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే వాహన దారుల రాకపోకలు పెరగడంతో ఆ రోడ్డు నిత్యం రద్దీగా మారింది. అదిగాక ప్రమాదాలకు కేరాఫ్ గా మ్యాన్ హెూల్ నోరు తెరిచి ఉండడంతో స్థానికులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు.భాజాపా సీనియర్ నాయకుడు ఏనుగుల తిరుపతికి స్థానికులు విషయం వెల్లడించారు.ఆయన యుద్ధప్రాతిపదికన ఏఈ ఆశ,వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ కి ఫిర్యాదు చేశారు.సానుకూలంగా స్పందించిన అధికారులు రెండు రోజులు సెలవులు ఉండడంతో,నిన్న అధికారుల ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది మ్యాన్ హెూల్ కవర్ నీ తొలగించి దాని స్థానంలో నూతన కవర్ ఏర్పాటు చేశారు.సిండికేట్ బ్యాంకు కాలనీలో సాయి పద్మజ అవెన్యూ అపార్ట్మెంట్ వాసులు బిజెపి నేత ఏనుగుల తిరుపతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఆయన చిరునవ్వుతో "సదా మీ సేవలో"అంటూ,అందరితో కాసేపు చర్చించారు.

## ఎమ్మెల్యే పై నిరాధార ఆరోపణలు తగవు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య తమ వద్ద పనిచేస్తున్న డ్రైవర్ని హత్య చేశారన్న నేరారోపణలతో అరెస్ట్ అయిన జనసేన నాయ కులు కోటా వినుత, కోట చంద్రబాబు ఎమ్మెల్యే సుధీరన్న పై నిరాధార ఆరోపణలు చేయటం తగదు అని ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య అన్నారు. జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జ్ కోట వినుత, కోట చంద్రబాబుతో పాటు మరో ముగ్గురిని కోట వినుత దగ్గర పనిచేస్తున్న డ్రైవర్ రాయుడు హత్య చేశారన్న ఆరోపణతో చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం రాత్రి చెన్నైలో కోర్టుకు తీసుకుని వెళ్లేటప్పుడు కోటా వినుత దంపతులు తమ తప్పేమీ లేదంటూ ఇదంతా కావాలనే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేశారు అని ఆరోపించడంపై సోమవారం ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్యపత్రిక ప్రక టన ద్వారా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారిపై నేరోరోపణ వచ్చినప్పుడు దాన్ని నిరూపించుకునే బాధ్యత వారిదే అని అన్నారు. అలా చేయకుండా ఇతరులపై అబాండం మోపటం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సుధీరన్న ఎలాంటి వారో నియోజ కవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. అనవసరంగా తమ ఎమ్మెల్యే పై ఇలాంటి నిందలు వేస్తే ప్రజలే తిరగబడే పరిస్థితి వస్తుందన్నారు. ఎన్నికల ముందు నుంచి సుధీరన్న గెలుపు కోసం ఏనాడు ఆ దంపతులు పనిచేయలేదని గుర్తు చేశారు. అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచి న సుధీరన్న పై ఆనాటి నుంచి ఇప్పటివరకు విషం చిమ్ముతున్నారని అన్నారు. హత్యకేసులో అరెస్ట్ అవటం తో వారు ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. అలాంటి వారు చేసే ఆరోపణలను నమ్మే పరిస్థితుల్లో నియోజకవర్గ ప్రజలు లేరని అన్నారు.

## సుపరిపాలలో తొలి అడుగు
## ఇంటింటికి మన ప్రభుత్వ కార్యక్రమం

**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** పట్టణంలోని 28వ వార్డు బృందమ్మ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి కరపత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు తల్లికి వందనం అన్నదాత సుఖీభవ,ఉచిత గ్యాస్ సిలిండర్లు,పెన్షన్లు,ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలాంటి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారన్నారు. ఈ పథకాలన్నీ ప్రజలకు అందుతున్నాయా లేదా అని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ప్రజలు కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నిటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు వైసిపి పార్టీలో కొంతమందికే పథకాల అందిస్తే కూటమి ప్రభుత్వంలో తన మన బేధం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుకున్నాయన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16 347 ఉద్యోగాలు కనిపించిన ఘనత ఒక చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, యూనిట్ ఇంచార్జ రమేష్ బాబు, బూత్ ఇంచార్జ భాస్కర్ గౌడ్,ఆనంద్ టిడిపి నాయకులు నాగరాజు గోపి గుత్తా విజయ్ కుమార్ నాయుడు చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.



## డాక్యుమెంట్ పోయింది

యాదగిరిగుట్ట మండలం మైలార్ గూడెం గ్రామం చెందిన నేను బండి వేణు, తండ్రి, ముత్యాలు గ్రామం మైలార్ గూడెం మండలం యాదగిరిగుట్ట జిల్లా యాదాద్రి భువనగిరి నేను బండి వేణు నా యొక్క ప్లాట్ డాక్యుమెంట్ పేపరు పోయింది. నారపల్లి లో సర్వేనెంబర్:728 ప్లాటు 70 పార్ట్ 71 లో 138 గజాలు ప్లాటు ఉంది. భువనగిరి నుండి యాదగిరిగుట్ట కు వెళ్తుండగా మార్గమధ్యంలో నా యొక్క డాక్యుమెంటు మిస్ అయిపోయింది. డాక్యుమెంట్ నెంబర్.12 518/2019 దయచేసి నా యొక్క డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన ఈ నెంబర్ కి సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ :9949504536.

# అల్లు అర్జున్ 4 అవతారాలు



అల్లు అర్జున్ , అట్లీ కాంబోలో భారీ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. %ూూూ% 22 (వర్కింగ్ టైటిల్)గా ప్రచారంలో ఉన్న ఈ సినిమాలో అల్లు అర్జున్ పాత్రలకు సంబంధించి కొన్ని రోజులుగా పలు కథనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అర్జున్ రెండు డిఫరెంట్ క్యారెక్టర్లలో కనిపించనున్నారని మొదట ప్రచారం జరిగింది. అయితే, లేటెస్ట్ గా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఇంట్రస్టింగ్ న్యూస్ బన్నీ ఫ్యాన్స్ ను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ మూవీలో అల్లు అర్జున్ మూడు తరాలకు చెందిన నలుగురు వ్యక్తుల పాత్రల్లో కనిపించనున్నారంటూ సినీ వర్గాలనుంచి వస్తున్న టాక్. తాత, తండ్రి, ఇద్దరు కుమారులుగా అర్జున్ స్క్రీన్ పై సందడి చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. అట్లీ ఆలోచనకు ఫిదా అయిన బన్నీ ఆ పాత్రల్లో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారని సమాచారం. అయితే, హీరో అర్జున్ పాత్రలకు సంబంధించి మూవీ మేకర్స్ నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదు. ఒకవేళ ఈ కథనాలు నిజమైతే ఒక సినిమా కోసం విభిన్నమైన పాత్రల్లో బన్నీ నటించడం ఇదే తొలిసారి అవుతుంది. పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉంటే సైన్స్ ఫిక్షన్ మూవీగా ఈ సినిమా ఉండనుందని టాక్. దీని కోసం మేకర్స్ ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించే పనిలో ఉంది. ఈ క్రమంలో హాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థ ఈ సినిమా కోసం రంగంలోకి దిగింది. సన్ పిక్చర్స్ సంస్థ అంతర్జాతీయ ప్రమాణాలతో భారీ బడ్జెట్‌తో ఈ మూవీ నిర్మిస్తోంది. ఇందులో మొత్తం ఐదుగురు హీరోయిన్లు నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అందులో ఒకరు దీపికా పదుకొణె అని ఇప్పటికే మూవీ యూనిట్ క్లారిటీ ఇచ్చింది. మిగిలిన హీరోయిన్లకు సంబంధించి జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్, రష్మిక, భాగ్యశ్రీ బోర్సే పేర్లు వినిపిస్తున్నాయి. హాలీవుడ్‌కు అగ్ర హీరో అయిన విల్ స్మిత్ ఈ సినిమాలో ఓ కీ రోల్ చేస్తున్నారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

# మళయాళీ సినిమాలో నటించాలంటేనే భయం



బాలీవుడ్ బ్యూటీ శిల్పాశెట్టి కీ రోల్ చేసిన మూవీ 'కేడీ ద డెవిల్'. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా కొచ్చిన్ లో జరిగిన ఓ కార్యక్రమంలో శిల్పాశెట్టి ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. తను ఇప్పటివరకు ఎన్నో భాషల్లో నటించానని.. అయితే మళయాళ ఇండస్ట్రీలో వర్క్ చేయాలంటే మాత్రం భయపడ్డానన్నారు. ఆ ఇండస్ట్రీ నుంచి ఎన్నో ఆఫర్స్ వచ్చినా ఓకే చేయలేదట. దానికో రీజన్ ఉందట, మళయాళీ సినిమాల్లో ఎమోషన్స్ ను ఎంతో చక్కగా స్క్రీన్ మీదకు తీసుకొస్తారని.. అక్కడి వారి వర్క్ చైసి ఎన్నోసార్లు ఆశ్చర్యపోయానని చెప్పుకొచ్చారు. ఆ ఇండస్ట్రీలో ఏదైనా సినిమా అంగీకరిస్తే.. నా పాత్రకు సరైన న్యాయం చేయలేనేమోనని అనిపిస్తుందని .. అందుకే ఇప్పటి వరకు అక్కడ ఎలాంటి ఆఫర్ ని ఒప్పుకోలేదని చెప్పింది శిల్పా. భవిష్యత్తులోనైనా ధైర్యం తెచ్చుకుని యాక్ట్ చేస్తానేమో చూడాలి అంటోంది. తప్పకుండా ఒక మళయాళీ సినిమానైనా చెస్తానంటోంది శిల్పా శెట్టి.

# కావాలయ్యాను మించేలా ఉంది



ఒకప్పుడు ఐటెం సాంగ్స్ కంపోజ్ చేయాలంటే దేవిశ్రీ ప్రసాద్ తర్వాతే ఎవరైనా అన్నట్లుండేది. కానీ ఇప్పుడంతా అనిరుధ్ రవిచందర్‌దే హవా. అతను మంచి ఊపున్న పాట కంపోజ్ చేసి వదిలాడంటే సోషల్ మీడియా షేక్ అయిపోవాల్సిందే. అతడి ఐటెం సాంగ్స్‌లో జైలర్ కోసం చేసిన కావాలయ్యా పాట టాప్ అని చెప్పొచ్చు. ఆ పాట ఊపే వేరు. తమన్నా ఆ పాటకు అదిరిపోయే స్టెప్పులు వేయడం.. చిత్రీకరణ కూడా వేరే లెవెల్లో ఉండడంతో అది సోషల్ మీడియాలో మామూలుగా వైరల్ కాలేదు. రీల్స్, షార్ట్స్‌లో ఆ పాటకు వచ్చిన ఆదరణ అంతా ఇంతా కాదు. దీన్ని కొట్టే పాట ఇంకోటి రాదని అనుకున్నారంతా. కానీ ఇప్పుడు అనిరుధే కంపోజ్ చేసిన మోనికా సాంగ్ దాన్ని మించిపోయేలా కనిపిస్తోంది. కూలీ సినిమా నుంచి సెకండ్ సింగిల్‌గా రిలీజ్ చేసిన ఈ సాంగ్ 24 గంటలు తిరిగేసరికే సోషల్ మీడియాను ఒక ఊపు ఊపేస్తోంది. ట్యూన్ మంచి ఊపుతో సాగడం.. అనిరుధ్, సుభాషిణి కలిసి హుషారుగా పాడడం.. అన్నింటికీ మించి పూజాహెగ్డే సూపర్ సెక్సీ అప్పీయరెన్స్.. మంచి జోష్‌తో సాగిన స్టెప్పులు.. ఇలా అన్నీ ప్లస్ అయి పాట ఇన్‌స్టంట్‌గా హిట్ అయిపోయింది. అప్పుడే దీని మీద బోలెడన్ని ఎడిట్లు వచ్చేశాయి సోషల్ మీడియాలో. రీల్స్, షార్ట్స్‌లో కూడా ఈ పాట ట్రెండ్ అవడం మొదలైంది. యూట్యూబ్‌లో వ్యూస్, లైక్స్ మోతెక్కిపోతున్నాయి. పూజా ఇంత హాట్‌గా కనిపించిన పాటలు అరుదు కావడంతో ఆమె గ్లామర్ ఫ్యాన్స్ వెర్రెత్తిపోతున్నారు. కావాలయ్యా పాటను ఇది కచ్చితంగా అధిగమించేలాగే కనిపిస్తోంది. ఇంకా రిలీజ్‌కు నెలకు పైగా సమయం ఉంది. ఈ లోపు మోనికా పాట ఎక్కడికో వెళ్లిపోయేలా కనిపిస్తోంది.

# చాలా గమ్మత్తుగా ఉండే సినిమా

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సమర్పిస్తున్న రూరల్ కామెడీ 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. కేరాఫ్ కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాలతో అనుబంధం కలిగిఉన్న నటి-, చిత్ర నిర్మాత ప్రవీణ పరుచూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది. మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 18న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో హీరో మనోజ్ చంద్ర మాట్లాడుతూ "ప్రవీణ పరుచూరి%ొ% సినిమాల్లో నటించాలంటే నటిస్తే సరిపోదు జీవించాలని అన్నారు. అలా రామకృష్ణ క్యారెక్టర్ కి నేను ప్రాణం పోశాను. అందరూ ఈ సినిమాని ఆస్వాదిస్తారని భావిస్తున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ ప్రవీణ పరుచూరి మాట్లాడుతూ "సినిమా చాలా గమ్మత్తుగా ఉంటుంది. సినిమా చూస్తున్నప్పుడు చాలా హాయిగా నవ్వుకుంటారు. సెకండ్ హాఫ్‌లో నా స్టైల్‌లో కొన్ని కాన్సెప్ట్ ఉంటాయి. తప్పకుండా ఈ సినిమా ఆలోచన కలిగించేలా ఉంటుంది"అని అన్నారు. ఈ కార్యక్రమంలో బెనర్జీ, రవీంద్ర విజయ్, ఫణి పాల్గొన్నారు.



# 'జూనియర్' గెస్ట్‌గా ఎన్టీఆర్



యంగ్ హీరోల సినిమాల ఫంక్షన్స్‌కు స్టార్ హీరోలు హాజరు కావడం కామన్. జూనియర్ ఎన్టీఆర్ ఎంతో మంది హీరోల సినిమాల ఫంక్షన్స్‌కు హాజరవుతూ ఉంటారు. త్వరలో మరో కొత్త హీరో సినిమా వేడుకకి ఎన్టీఆర్ హాజరు కాబోతున్నాడు. కన్నడ, తెలుగులో రూపొందిన 'జూనియర్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్ పాల్గొనబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. హైదరాబాద్‌లో జరగబోతున్న ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి టాలీవుడ్ నుంచి గెస్ట్‌గా ఎన్టీఆర్ హాజరు కాబోతున్నాడని, మరో ఫేమస్ డైరెక్టర్ కూడా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హాజరు అయ్యే అవకాశాలు ఉన్నాయంటూ ఇండస్ట్రీ వర్గాల నుంచి సమాచారం. బెంగళూరులో జరగబోతున్న జూనియర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్‌ను ఆహ్వానించిన యూనిట్ సభ్యులు తెలుగు రాష్ట్రాల ప్రమోషన్స్ బాధ్యతను ఎన్టీఆర్ మీద పెట్టినట్లుగా తెలుస్తోంది. గాలి జనార్ధన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి హీరోగా నటించిన జూనియర్ సినిమాను ఈనెల 18న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఇప్పటికే విడుదలైన వైరల్ వయ్యారి పాట సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పుడు సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు ఎన్టీఆర్ వస్తే.. ఈ సినిమా స్థాయి తెలుగు మార్కెట్‌లో ఖచ్చితంగా డబుల్ అవుతుందని సినీ ఇండస్ట్రీ టాక్. గాలి జనార్ధన్ రెడ్డి ఫ్యామిలీ హీరో కావడంతో కన్నడంతో తెలుగు రాష్ట్రాల్లో కిరీటి గురించి చర్చ జరుగుతోంది. తెలుగు వారికి గాలి జనార్ధన్ రెడ్డి పరిచయమే. అందుకే కిరీటి సినిమాకు టాలీవుడ్‌లోనూ మంచి క్రేజ్ ఉంది. జూనియర్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ఎన్టీఆర్‌ను ఆహ్వానించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు. ఖచ్చితంగా ఈ సినిమాకి పాజిటివ్ బజ్ క్రియేట్ చేయడంలో ఎన్టీఆర్ కీలక పాత్ర పోషిస్తారనేది ఫిల్మ్ నగర్ టాక్.

# పవన్ వచ్చే వరకు వెలవెలే



ఎప్పుడో ఒకసారి కాస్త బాక్సాఫీస్ కళకళలాడడం.. ఆ తర్వాత మళ్లీ వెలవెలబోవడం.. ఈ ఏడాదంతా ఇదే వరస. మే తొలి రెండు వారాల్లో కొంచెం సందడి కనిపించింది. తర్వాత నెల రోజుల పాటు గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. మళ్లీ జూన్ మూడో వారంలో వచ్చిన కుబేర సినిమాతో మళ్లీ థియేటర్లలో జనం కనిపించారు. ఆ సినిమా రెండు మూడు వారాల పాటు సందడి చేసింది. కన్నప్ప ఒక వీకెండ్ వరకు పర్వాలేదనిపించింది. ఇక అంతే.. ఆ తర్వాత కథ మళ్లీ మామూలే. గత వారం వచ్చిన తమ్ముడు సినిమా వీకెండ్లోనే వాషౌట్ అయిపోయింది. 3 బీహెచ్‌కేకు టాక్ బాగున్నా.. అనువాద చిత్రం కావడం వల్ల పెద్దగా ఆక్యుపెన్సీలు కనిపించలేదు. ఇక ఈ వారం సంగతి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. ఓ భామ అయ్యో రామ, ద 100 సినిమాలు రిలీజైనట్లు కూడా జనాలకు తెలియని పరిస్థితి. సుహాస్ సినిమాలంటే కంటెంట్ రిచ్ అనే అభిప్రాయాన్ని ఇటీవలి తన చిత్రాలు మార్చేస్తున్నాయి. ఓ భామ అయ్యో రామ తన కెరీర్లో వీకెస్ట్ మూవీగా గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమాకు అసలే బజ్ లేదు. పైగా బ్యాడ్ రివ్యూలు, టాక్‌తో తొలి రోజే థియేటర్లు ఖాళీ అయిపోయాయి. మొగిలి రేకులు సీరియల్ ఫేమ్ ఆర్కే సాగర్ నటించిన ద 100 సినిమా కూడా ప్రేక్షకులను థియేటర్ల వైపు ఆకర్షించలేకపోయింది. ఆ సినిమా నామమాత్రంగా రిలీజైంది. టాక్ పర్వాలేదనిపించినా.. థియేటర్లలో జనం లేరు. వచ్చే వారం మీద కూడా పెద్దగా ఆశలు పెట్టుకునే పరిస్థితి లేదు. గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి డెబ్యూ మూవీ జూనియర్‌తో పాటు కేరాఫ్ కంచరపాలెం నిర్మాత ప్రవీణ పరుచూరి దర్శకురాలిగా అరంగేట్రం చేస్తున్న కొత్తపల్లిలో ఒకప్పుడు చిత్రాలు వచ్చే వీకెండ్లో రిలీజవుతున్నాయి.

# సెలవు తీసుకున్న దిగ్గజ తార 'బి సరోజాదేవి'



టాలీవుడ్ నట దిగ్గజం కోట శ్రీనివాసరావు పరమపదించిన వార్త హృదయాల బరువు తగ్గించక ముందే సినీ పరిశ్రమలో మరో విషాదం చోటు చేసుకుంది. లెజెండరీ నటి బి సరోజా దేవి కన్నుమూశారు. 1938 పోలీస్ ఉద్యోగి భైరప్ప, రుద్రమ్మలకు నాలుగో సంతానంగా జన్మించిన సరోజాదేవికి చిన్నప్పటి నుంచే నాట్యం, నటన మీద విపరీతమైన ఆసక్తి ఉండేది. నాటకాల్లో రాణించిన తండ్రి ప్రోత్సాహంతోనే సినిమాల్లోకి ప్రవేశించారు. 1955లో తొలి అవకాశం మహాకాళి కాళిదాసు రూపంలో దక్కింది. డెబ్యూనే ఘనవిజయం సాధించడంతో 17 ఏళ్ళ వయసు నుంచే బిజీ హీరోయిన్ గా మారిపోయారు. రెండేళ్లకే తెలుగులో ఎన్టీఆర్ సరసన పాండురంగ మహత్యం అవకాశం రావడంతో వెనుదిరిగి చూడాల్సిన అవసరం లేకపోయింది. తమిళంలో ఎంజిఆర్‌తో నాన్ స్టాప్ గా 26 సూపర్ హిట్ సినిమాల్లో నటించిన అరుదైన ట్రాక్ రికార్డు సరోజాదేవి స్వంతం. అప్పట్లో ఈ జోడిని చూసి ఈర్ష్య పడిన తోటి కథానాయికలు ఎందరో తమ అక్కసుని వివిధ రూపాల్లో ప్రదర్శించడం పత్రికల్లో వచ్చేది. హిందీలో దిలీప్ కుమార్ తో నటించిన పైగామ్ బ్లాక్ బస్టర్ సక్సెస్ రాజేంద్ర కుమార్, రాజ్ కపూర్, సునీల్ దత్ లాంటి దిగ్గజాలతో పని చేసే అదృష్టాన్ని కలిగించింది. ఇరవై ఆరు సంవత్సరాల పాటు 160కి పైగా సినిమాల్లో హీరోయిన్ గా నటించిన ఘనత ఈవిడకే దక్కింది. 2009లో రిలీజైన సూర్య ఘటికుడు సరోజాదేవి గారి చివరి సినిమా. ఆ తర్వాత నటన నుంచి రిటైర్ మెంట్ తీసుకున్నారు. తెలుగులో సరోజాదేవికి ఎన్నో క్లాసిక్స్ ఉన్నాయి. భూకైలాస్, సీతారామ కళ్యాణం, జగదేకవీరుని కథ, శ్రీ కృష్ణార్జున యుద్ధం, ఆత్మబలం, దాగుడుమూతలు, భాగ్య చక్రం, మాయని మమత, పండంటి కాపురం, శ్రీ రామాంజనేయ యుద్ధం, దానవీరశూరకర్ణ లాంటి ఎన్నో సూపర్ హిట్స్ లో భాగం పంచుకున్నారు.

# పోతారం గ్రామపంచాయతీ ఖర్చు చేసిన పూర్తి సమాచారం ఇవ్వండి

**- సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు..**



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని మండలం పోతారం గ్రామపంచాయతీ లో ఖర్చు చేసిన నిధుల యొక్క పూర్తి సమాచారం ఇవ్వాలని పోతారం గ్రామానికి చెందిన కరెంగల లావణ్య సమాచారం ద్వారా దరఖాస్తు పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు నమర్పించారు. పోతారం గ్రామపంచాయతీ కి సంబంధించిన 2013 జనవరి నుంచి 2025 జూన్ వరకు ఖర్చు చేసిన నిధులపై పూర్తి సమాచారం ఇవ్వాలి.ఎలాంటి మినహాయింపులు లేకుండా ఇవ్వాలని కార్యదర్శికి దరఖాస్తు ఇచ్చారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం అంకితం

**- రాష్ట్ర విప్ : ఆది శ్రీనివాస్**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** పేదల సంక్షేమమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో 9 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.14.20 లక్షల విలువగల చెక్కులు, అర్బన్-పట్టణ ప్రాంతాల 32 మంది సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు రూ.10.72 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విప్ ఆది మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డుకూడా ఇవ్వలేదని విమర్శించారు. కొత్త ప్రభుత్వం 5.61 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, 27.83 లక్షల అదనపు కుటుంబ సభ్యులను నమోదుచేసిందన్నారు. కార్డుదారులకు నెలకు 6 కిలోల సన్న బియ్యం కూడా అందిస్తోందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల గృహ కలలు సాకారమవుతున్నాయని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పంపిణీ జరుగుతోందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల 8అమలుకు రాష్ట్ర క్యాబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని పంచాయతీ రాజ్ చట్ట సవరణకు ఆర్డినెన్స్‌ను ఆమోదించిందని పేర్కొన్నారు.

# కోట శ్రీనివాసరావు మృతి

## వేములవాడలో కళాకారుల ఘన నివాళి



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** ప్రముఖ సినీ నటుడు,పద్మశ్రీ అవార్డు గ్రహీత కోట శ్రీనివాసరావు మృతి పట్ల తెలంగాణ ఉద్యమ కళాకారులు సోమవారం వేములవాడలో ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం ఆధ్వర్యంలో ఈ సంతాప సభ జరిగింది.సభ ప్రారంభంలో కోట మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్,కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ "విలక్షణమైన పాత్రలతో తెలుగు సినిమా రంగాన్ని ఏకకాలంలో నవ్వించిన, ఆలోచింపజేసిన నటుడు కోట శ్రీనివాస్ నాటకరంగానికి ఆయన చేసిన సేవలు మరవలేనివి. చిత్ర పరిశ్రమకు, కళారంగానికి ఆయన మృతి తీరనిలోటు."అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ విభాగం కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు,జిల్లా కళాకారుల అధ్యక్షులు బొజ్జ కనకయ్య,వారాల దేవయ్య,న్యాయ సలహాదారు నేరెళ్ల తిరుమల గౌడ్,ఉపాధ్యక్షులు బుర్రి శంకరయ్య,కనపర్తి హనుమాండ్లు,ఆడెపు చందు, గుమ్మడి రాజేశం,ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ,మీడియా కార్యదర్శి మామిండ్ల సత్తయ్య,బోయినిపల్లి మండల అధ్యక్షులు మొగిలోజి లక్ష్మీరాజం,సావనపల్లి లక్ష్మీరాజం,తదితర మండల, జిల్లాస్థాయి కళాకారులు పాల్గొన్నారు.కోట జీవితంలోని గుర్తుపెట్టుకోదగ్గ చిత్రాలు, పాత్రలు, ఆయన నటనా ప్రావీణ్యం గురించి ఈ సందర్భంగా పలువురు కళాకారులు పేర్కొన్నారు.

# వేములవాడ రాజన్న సేవలో.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారిని సోమవారం చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం కు ఆలయ అధికారులు,అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వస్తితో ఘనంగా స్వాగతం పలికారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సత్యం స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం అద్దాల కళ్యాణ మండపంలో వేద పండితులు వేదోక్త ఆశీర్వచనం చేయగా ఆలయ ఈఓ రాధాభాయి ఎమ్మెల్యేకు శేష వస్త్రం కప్పి,స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.ఎమ్మెల్యే వెంట ఏఈఓలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్,జి.అశోక్ కుమార్,ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ,ఇన్స్పెక్టర్ ఎం.రాజేందర్,తదితర ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

# విఘ్నేశ్వరుని పూజిస్తే సంకటాలు తొలగిపోతాయి

**- ఘనంగా సంకష్టహర చతుర్థి వేడుకలు**

**మంథని ( ప్రశ్న న్యూస్)** ఆషాడ మాసం శుక్లపక్షం సోమవారం రోజున సంకష్టహర చతుర్థి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి దేవాలయంలో భక్తులు విశేష సంఖ్యలో విఘ్నేశ్వరుని దర్శించుకున్నారు. ఉదయం ఐదు గంటల నుండి రాత్రి చంద్ర ఉదయం సమయం వరకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ పూజారి పల్లి రాము భక్తులతో ప్రత్యేక పూజలు చేయించారు. గణపతికి అత్యంత ప్రీతిపాత్రమైన తిథులలో ప్రధానమైనది చవితి తిథి మానవుల కష్టాల నుండి గట్టెక్కించేది సంకటహర చతుర్థి వ్రతం ఎంతో శ్రేష్టమైనది.గణపతికి అత్యంత ప్రీతిపాత్రమైన తిథులలో ప్రధానమైనది చవితి తిథి. పౌర్ణమి తరువాత వచ్చే చతుర్థి రోజున చేసే వ్రతంను సంకష్టహర చతుర్థి లేదా సంకటహర చతుర్థి వ్రతం అంటారు. ఇందులో వరద చతుర్థి ని వినాయక వ్రతం గా వినాయక చవితి రోజున ఆచరిస్తారు. సంకటములను తొలించే సంకట హర చతుర్థి వ్రతంను మాత్రం ఆలంబనంగా ఆచరిస్తూ ఉంటారు.

## సంకటహర చతుర్థి వ్రత పూజా విధానం

సంకష్టహరచవితి వ్రతాన్ని 3, 5, 11 లేదా 21 నెలలపాటు ఆచరించాలి. ఈ వ్రతాన్ని బహుళ చవితి నాడు ప్రారంభించాలి. వ్రతాచరణ రోజున ప్రాతఃకాలమే తలస్నానం చేసి ఆ తరువాత గణపతిని పూజించాలి. అరమీటరు పొడవు ఉన్న తెలుపు లేదా ఎరుపు రవికల గుడ్డముక్క తీసుకుని వినాయకుడి ముందు పెట్టి దానిని పసుపు, కుంకుమలతో అలంకరణను చేయాలి. మనస్సులోని కోరికను తలచుకొని మూడు గుప్పిళ్ళ బియ్యాన్ని గుడ్డలో వేసిన తరువాత తమలపాకులో రెండు ఎండు ఖర్జూరాలు, రెండు వక్కలు, దక్షిణ పెట్టి మనసులోని కోరికను మరొకసారి తలచుకుని మూటకట్టాలి. సంకటనాశన గణేశ స్తోత్రం, సంకట హర చతుర్థి వ్రత కథను చదవవలెను. ఆ మూటను స్వామి ముందు పెట్టి ధూపం వెలిగించి కొబ్బరికాయ లేదా పళ్ళు స్వామికి నివేదించాలి. తదుపరి గణపతి ఆలయానికి వెళ్ళి 3 లేక 11 లేక 21 ప్రదక్షిణాలు చేయాలి. శక్త్యానుసారము గరిక పూజను కాని, గణపతి హెూమమును కాని చేయిన్చుకోనవచ్చును. సూర్యాస్తమయం వరకూ పూజ చేసిన వినాయకుడిని కదపరాదు. సూర్యుడు అస్తమించిన తరువాత స్నానం చేసి దీపం వెలిగించి తిరిగి వినాయకుడికి లఘువుగా పూజ చేయాలి. నియమం పూర్తయిన తరువాత వినాయకుడికి కట్టిన ముడుపు బియ్యంతో పొంగలి చేసి స్వామికి నివేదించి సాయంత్రం ఆరగించాలి.

## సంకట హర చతుర్థి వ్రత కథ:-

ఒకానొకనాడు ఇంద్రుడు తన విమానంలో బృఘండి ( వినాయకుని గొప్ప భక్తుడు ) అనే ఋషి దగ్గర్నించి ఇంద్రలోకానికి తిరిగి వెలుతుండగా ఘర్సేన్ అనే రాజు రాజ్యం దాటే సమయంలో అనేక పాపములు చేసిన ఒకానొక వ్యక్తి ఆకాశంలో పయనించే ఆ విమానంపై దృష్టి సారించాడు. అతని దృష్టి సోకగానే ఆ విమానం చటుక్కున భూమిపై అర్థాంతరంగా ఆగిపోవటం జరిగింది. ఆ ఇంద్ర విమానం అద్భుతమైన వెలుగుకి ఆశ్చర్యచకితుడైన ఆ దేశపురాజు సురసేనుడు గబగబ బయటికి వచ్చి ఆ అద్భుతాన్ని చూసి ఆశ్చర్యం చెందుతూ చూడ సాగాడు. అక్కడ ఇంద్రుని చూసి ఎంతో సంతోషానికి లోనయిన మహారాజు ఆనందంతో నమస్కరించారు. ఇంద్రునితో అక్కడ విమానం ఎందుకు ఆపినారో కారణం అడిగాడు. అపుడు ఇంద్రుడు ఓ రాజా! మీ రాజ్యంలో పాపాలు అధికంగా చేసిన వ్యక్తి ఎవరిదో దృష్టి సోకి విమానం మార్గమధ్యలో అర్థాంతరంగా ఆగింది అని చెప్పాడు. అపుడు ఆ రాజు అయ్యా! మరి మళ్ళీ ఆగిపోయిన విమానం ఎలా బయలుదేరు తుంది అని అడిగాడు వినయంగా! అపుడు ఇంద్రుడు ఇవాళ పంచమి, నిన్న చతుర్థి. నిన్నటి రోజున ఎవరైతే ఉపవాసం చేసారో వారి పుణ్యఫలాన్ని నాకిస్తే నా విమానం తిరిగి బయలుదేరుతుంది అని చెప్పాడు. సైనికులంతా కలిసి రాజ్యం అంతా తిరిగారు అన్వేషిస్తూ ఒక్కరైనా నిన్నటి రోజున ఉపవాసం చేసిన వారు కనబడకపోదురా? అని! కానీ దురదృష్టవశాత్తు అలా ఎవరూ దొరకలేదు. అదే సమయంలో కొందరు సైనికుల దృష్టిలో ఒక గణేష దూత వచ్చి మరణించిన స్త్రీ మృతదేహాన్ని తీసుకెళ్ళటం కనబడింది. సైనికులు వెంటనే ఎంతో పాపాత్మురాలైన స్త్రీని ఎందుకు గణేష లోకానికి తీసుకువెడుతున్నారని ప్రశ్నించారు. దానికి గణేశ దూత, 'నిన్నంతా ఈ స్త్రీ ఉపవాసం వుంది. తెలియకుండానే ఏమీ తినలేదు. చంద్రోదయం అయిన తర్వాత లేచి కొంత తిన్నది. రాత్రంతా నిద్రించి చంద్రోదయ సమయాన నిద్రలేచి కొంత తినటం వల్ల ఆమెకి తెలియకుండానే సంకష్ట చతుర్థి వ్రతం చేసింది. ఈ రోజు మరణించింది' అని చెప్పాడు. అంతేకాక ఎవరైనా తమ జీవితకాలంలో ఒక్కసారైనా ఈ వ్రతం చేస్తే వారు గణేష లోకానికి గాని స్వనంద లోకానికి గాని చేరుకోటం మరణానంతరం తథ్యం అని చెప్పాడు. గణేషుని దూతని అపుడు



సైనికులు ఎంతో బ్రతిమాలారు. ఆ స్త్రీ మృతదేహాన్ని తమకిమ్మని, అలా చేస్తే విమానం తిరిగి బయలుదేరుతుందని ఎంతో చెప్పారు. ఆమె పుణ్య ఫలాన్ని వారికివ్వటానికి గణేషుని దూత అంగీకరించనే లేదు. ఆమె దేహం పై నుండి వీచిన గాలి ఆ విమానం ఆగిపోయిన చోట చేరి విస్ఫో టనం కలిగించింది. మృతదేహం పుణ్యఫలం పొందినది కావటం వలన ఆ దేహాన్ని తాకిన గాలి సైతం పుణ్యం పొందింది. దాని వలన ఇంద్రుని విమానం బయలుదేరిందని చెప్పచ్చు.ఈ కథ సంకష్ట హర చవితి ప్రాముఖ్యత, ఆధ్యాత్మిక విలువలతో పాటు సంకష్ట చవితి ఉపవాసం మొదలైన విషయాలు తెలుపుతున్నది. వినాయకుని భక్తులందరి దృష్టిలోనూ ఈ వ్రతం చేయటం వలన చాలా పుణ్యం పొందుతారని భావన! ఈ వ్రత మహత్యం వలన ఈ వ్రతం ఆచరించిన వారు ఎవరైనా గణేషుని లోకానికి లేదా స్వనంద లోకానికి వెడతారని అక్కడ భగవంతుని ఆశీస్సుల వల్ల ఎంతో ఆనందాన్ని అనుభవిస్తారని శాస్త్రాల ద్వారా తెలుపబడింది.

# ఆర్యవైశ్య అన్నదాన సత్రంపై విచారణ చేపట్టాలి

**- పత్రికల్లో వస్తున్న కథనాలపై స్పందించిన సామాజిక కార్యకర్త**

**- ప్రజావాణిలో ఆధారాలతో ఫిర్యాదు**

కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) భద్రాద్రి జిల్లా కేంద్రం సూపర్ బజార్ సెంటర్లో ఉన్న ఆర్యవైశ్య అన్నదాన సత్రం లోపాలపై సంబంధిత ప్రభుత్వ అధికారులు విచారణ చేపట్టాలని సామాజిక కార్యకర్త మురళి డిమాండ్ చేశారు. అన్నదాన సత్రం లోపాలపై ఇటీవల ఇటీవల పత్రికల్లో కథనాలు రావడం జరిగింది. ఈ కథనాలకు స్పందించిన సామాజిక కార్యకర్త మురళి భద్రాద్రి జిల్లా కలెక్టరేట్లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్యవైశ్య అన్నదాన సత్రంపై విచారణ జరపాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త మురళి మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణం ఎంజీ రోడ్డులో ఆర్య వైశ్య అన్నదాన పత్రం ఉందని ఈ సత్రాన్ని కొందరు దాతల సహకారంతో ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. గతంలో ఈ సత్రంలోని నిత్య అన్నదానం జరిగేదన్నారు. 1933 సంవత్సరంలో బ్రిటిష్ కాలంలో ఈ సత్రం స్థాపించారన్నారు. కోపరేటివ్ సొసైటీ హైదరాబాద్ లో సత్రం 140/1960 నెంబర్ లో రిజిస్ట్రేషన్ అయిందన్నారు.అయితే ఈ సత్రానికి కమిటీ కూడా ఉందని తెలిపారు.2008 సంవత్సరం నుండి 2011 వరకు కమిటీ ఉందని ఆ తర్వాత నుండి కొత్త కమిటీ ఏర్పాటు కాలేదు అన్నారు. కొత్త కమిటీ ఏర్పాటు కాకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఈ సత్రం ఆస్తి విలువ దాదాపు 200 కోట్లుగా ఉంటుందని చెప్పారు. అయితే తేదీ23-2-2004న ఆర్ సీ నెంబర్ 1/2004 ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ దేవాదాయ శాఖ ఖమ్మం అధికారులు సత్రంను పూర్తిగా ఎండోమెంట్ చేయమని అధికారులు సత్రం ఇన్చార్జిన కోరినట్లు కూడా సమాచారం ఉందన్నారు. ఈ సత్రం పరిధిలో చుట్టూ దుకాణాలు కూడా ఉన్నాయని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ పత్రంపై ఎలాంటి ఆడిట్ లేనందువ కొందరు కలిసి ఆర్య వైశ్య సత్రం నిధులను వారి సొంత అవసరాలకు వినియోగించుకున్నట్లుగా తెలిసిందన్నారు.కమిటీలోని కొందరు అక్రమాలకు పాల్పడుతున్నట్లు కూడా ప్రచారం ఉందన్నారు. సత్రానికి సంబంధించిన షాపులను సొంతంగా మార్చుకునేందుకు ఒక వ్యక్తి జీవో 76 ద్వారా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నట్లుగా ఆరోపించాడు.సత్రంపై వస్తున్న ఆరోపణలపై అధికారులు విచారణ జరిపి సత్రం ద్వారా నిత్య అన్నదానంతో పాటు 2008లో ఉన్న కమిటీ సభ్యులను కూడా విచారణ జరపాలని కోరారు. ఆర్యవైశ్య సత్రాన్ని అక్రమార్కులు దోచుకోకుండా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పథంలో కొనసాగే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు సత్రం ఎండోమెంట్ పరిధిలోని పూర్తిస్థాయిలో నడిచే విధంగా చూడాలని సామాజిక కార్యకర్త మురళి అధికారులకు విజ్ఞప్తి చేశారు.



# బోయినిపల్లిలో ప్రభుత్వ పాఠశాలల ఆర్.జె.డి. క్షేత్రస్థాయి పర్యటన

**- మధ్యాహ్నం భోజనం, పాఠశాల నిర్వహణపై ఆర్జేడీ సమీక్ష**



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** విద్యార్థుల భవిష్యత్తు మెరుగుదల కోసం ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోంది. ఈ క్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సోమవారం వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జెడీ) సత్యనారాయణ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగాసమయానుకూలంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందుతున్న తీరును పరిశీలించి,ఆహార నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. బహుళ అంశాలపై సూచనలు ఇచ్చి, పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్, జెడ్పీ హెచ్ఎస్ హెచ్ఎం భూమయ్య,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్శన విద్యా రంగంలో జవాబు దారీదనాన్ని పెంపొందించే దిశగా మార్గదర్శకంగా నిలిచిందని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.



# వేములవాడలో కూల్చివేతలు- ఆకస్మిక తనిఖీలు

**- క్షేత్రస్థాయి లో జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా పర్యటన**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని తిప్పాపూర్‌లో రోడ్డు వెడల్పు ప్రక్రియలో భాగంగా అక్రమ నిర్మాణాల కూల్చివేత పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న పలు నిర్మాణాలను అధికారులు తొలగిస్తుండగా కలెక్టర్ చేరుకొని పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వాసితులు తమ సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్, "రోడ్డు విస్తరణతో భక్తులు, స్థానికులకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుంది" అంటూ వివరణ ఇచ్చారు.

## గోశాలలో ఆకస్మిక తనిఖీ

తిప్పాపూర్‌లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన గోశాలలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అకస్మిక తనిఖీ నిర్వహించారు.జీవాల స్థితి, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి, అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. "గోశాల ప్రాంగణం ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉండాలి. సిబ్బంది కోసం డ్రెస్ కోడ్ ఉండాలి. ప్రతి జీవంపై శ్రద్ధతో సంరక్షణ జరగాలి" అని ఆదేశించారు.

## ప్రాథమిక పాఠశాలలో క్లాసు తీసుకున్న కలెక్టర్

అనంతరం తిప్పాపూర్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో కలిసి పాఠాలు చదివిస్తూ, విద్యా ప్రమాణాలపై ఆరా తీశారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ పాఠాలు చదవాలని, రాయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాన్ని కూడా పరిశీలించిన కలెక్టర్, పిల్లల హాజరు, సరఫరా అవుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో వేములవాడ ఆర్డీఓ రాధాబాయి,మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏకాకి అయిన కవిత

## – మద్దతుగా రాని బీఆర్ఎస్

**తెలంగాణ మాట ముచ్చటలలో సామెతలు సహజం, అందుకే బీఆర్ఎస్ క్యాడర్ మౌనంగా ఉందా.? కార్యకర్తలకు ఆపద వస్తే టక్కువ స్పందించే కేటీఆర్, హరీష్ రావు అందుకే మౌనంగా ఉన్నారా.? తెలంగాణ సామెతలను అడ్డం పెట్టుకొని కవిత హైలెట్ కావడానికి ప్రయత్నిస్తున్నారా.?**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేసీఆర్ కుమార్తె కవిత తనపై కాంగ్రెస్ బహిష్కృత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తున్నారు. ఓ సామెతను అడ్డం పెట్టుకుని తన వ్యక్తిత్వాన్ని కించ పరిచేలా మాట్లాడారని మండిపడుతున్నారు. ఆమె అనుచరులు తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి చేయడం, అక్కడ ఆయన గన్ మెన్ కాల్పులు జరపడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ వ్యవహారంలో కవితకు సొంత పార్టీ నుంచి మద్దతు లభించడం లేదు. కవితను బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయకనే సస్పెండ్ చేశారా అన్నట్లుగా మారుతి పరిస్థితి. తెలంగాణ రాష్ట్రంలో తీన్మార్ మల్లన్న వర్సెస్ కవిత అన్న స్థాయికి చేరిన తగాదాలపై బీఆర్ఎస్ నేతలు నోరు మెదపాకపోవడంపై ప్రజలలో ఓ రకమైన ఆసక్తి నెలకొన్నది. కవితను బీఆర్ఎస్ పార్టీకి పూర్తిగా దూరం పెట్టారన్న సాంకేతాలు వెళుతున్నాయి.

### కవితకు బీఆర్ఎస్ నుంచి లభించని సపోర్ట్

కల్వకుంట్ల కవిత కేసీఆర్ కుమార్తె, ఆమెకు కష్టం వస్తే బీఆర్ఎస్ లో తీవ్ర స్పందన రావాలి. రాజకీయాలకు అతీతంగా వ్యక్తిగతంగా అయినా బీఆర్ఎస్ నేతలు, కుటుంబసభ్యులు కవితకు ముందుకు వస్తారు. కానీ తీన్మార్ మల్లన్న విషయంలో ఎవరూ స్పందించలేదు. బీఆర్ఎస్ మీడియాలోనూ ప్రాధాన్యత లభించలేదు. ఆమె డీజీపీ ఆఫీసుకు వెళ్లి ఫిర్యాదు చేసినా శాసనమండలి చైర్మన్ కు ఫిర్యాదు చేసినా ఎవరూ స్పందించలేదు. ఎవరో ఒకరిద్దరు నేతలు మొక్కుబడిగా స్పందించారు కానీ కవితపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచితమైన వ్యాఖ్యల విషయంలో అలాంటి సపోర్టు కవితకు లభించలేదు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు ఆమె వ్యక్తిత్వాన్ని కించ పరిచేలా ఉన్నాయని, ఇంటి ఆడపడుచుపై అలాంటి వ్యాఖ్యలు చేస్తే ఖచ్చితంగా ఆమెకు మద్దతుగా ఉండకపోవడం ఏమిటని బీఆర్ఎస్ నేతలలో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది.

### బీఆర్ఎస్ లో ఉన్నా సొంత రాజకీయాలు చేస్తున్న కవిత

కవిత రాజకీయంగా కేటీఆర్ తో సఖ్యతగా లేరు. ఇటీవల కొన్ని ఇంటర్వ్యూల్లో కేటీఆర్ నాయకత్వాన్ని అంగీకరించబోనని చెబుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తనది కూడా అని కవిత చెబుతున్నారు. పార్టీ వ్యవహారాల్లో సరైన ప్రాధాన్యత, పాత్ర లేదని జాగృతి పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కానీ బహిరంగంగా ఎప్పుడూ ఆమె బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా ప్రకటనలు చేయలేదు. కేసీఆర్ తమ నాయకుడు అనే అంటున్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తుందని అంటున్నారు. కానీ ఆమె ప్రత్యేకమైన దారిలో ఉన్నారని బీఆర్ఎస్ నేతలకు అర్థం కావడంతో ఆమెను దూరం పెట్టారు. పార్టీ నుండి సస్పెండ్ చేయకుండానే సస్పెండ్ చేసినట్టు కవితను పక్కకు పెట్టారని పార్టీ కార్యకర్తలలో జోరుగా చర్చ సాగుతోంది.

### తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై కవిత ఆవేదన

తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు చాలా ఘోరంగా ఉన్నాయని కవిత అనుచరులు అంటున్నారు. కానీ తెలంగాణలో అలాంటి సామెతలు సహజమే అందులో కవిత ఊహించుకున్నట్లు పెద్దగా ఏమీ లేదని అందుకోసమే బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఎవరు స్పందించలేదన్న చర్చ జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో వాడే సామెతల్ని తీసుకువచ్చి రాజకీయాల్లో అన్వయిస్తే ఘోరమైన అర్థాలు వస్తాయని అంటున్నారు. అయితే తన మాటల్ని తీన్మార్ మల్లన్న సమర్థించుకుంటున్నారు. ఈ వ్యవహారం ఇప్పుడు మరింతగా పెరుగుతుంది. కవిత ఒంటరి పోరాటం చేస్తున్నారు. కవిత సొంత రాజకీయాలు చేయాలని ప్లాన్ చేసుకున్న తర్వాత ఇక తనకు ఎలాంటి మద్దతు రాదు అని ఒంటరి పోరాటం చేయాల్సిందేనని ఫిక్సయి ఉంటే ప్రస్తుత పరిణామాలపై ఆమె పెద్దగా ఆశ్చర్యపోరు. కానీ వ్యక్తిగత దాడి జరిగినప్పుడు కూడా కుటుంబసభ్యులు మద్దతు తెలియచేయలేదని కవిత ఫీల్ అయితే కుటుంబ బంధాల మధ్య కూడా దూరం పెరుగుతుందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందించే కేటీఆర్, హరీష్ రావు కవిత విషయంలో మౌనంగా ఉండడం చూస్తుంటే తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం సామెతలు గానే చూడడం తో మౌనంగా ఉండి ఉన్నారని కొందరు కార్యకర్తలు పేర్కొంటున్నారు. సామెతలను కూడా రాజకీయం చేస్తూ ఇమేజ్ పెంచుకోవడానికి కవిత ప్రయత్నిస్తున్నారన్న వాదనలు జోరుగా వినిపిస్తున్నాయి.

# ఒరిజినల్ పాసులా, నకిలీ పాసులాపై విచారణ చేపడుతున్నాం

## కమిషనర్ వెంకట్ రావు


ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
ఒరిజినల్ పాస్ లా.?
నకిలీ పాస్ లా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల సందర్భంగా భక్తులకు విఐపి పాసులను దేవస్థానం కమిటీ వారు ముద్రించారు. ఉజ్జయిని మహంకాళి పాసులు రెండు రకాలుగా ముద్రించడంతో ప్రజలు అయోమయాన్ని గురయ్యారు. ప్రభుత్వము ఉత్సవం సందర్భంగా ఎన్ని పాసులను ముద్రించింది ఒరిజినల్ పాసులకు మోనోగ్రామ్ సీరియల్ నెంబర్లు ఉన్నాయని, మరోపాస్ కి మోనోగ్రామ్ సీరియల్ నెంబర్ లేకపోవడంతో ప్రజలు అయోమయానికి గురయ్యారని, మోనోగ్రామ్ సీరియల్ నెంబర్ లేని పాసులను ఎవరు ముద్రించారని ప్రజా ప్రశ్న విలేఖరి దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు తో మాట్లాడగా మా దృష్టికి రావడం జరిగిందని దీనిపై విచారణ చేసి వివరాలు తెలుపుతామని తెలిపారు. పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తానని వివరించారు.

# హెచ్ పి గ్యాస్ డీలర్‌పై స్థానికుల ఆగ్రహం

## – సబ్సిడీ లేకుండా, తూకంలో మోసం




నిజామాబాద్(ప్రశ్న న్యూస్) గ్యాస్ వినియోగదారులకు న్యాయం జరగడం లేదు. గ్యాస్ సబ్సిడీ మంజూరు కాకుండా, సిలిండర్ బరువులో భారీ తేడాలు నమోదవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.సిలిండర్ ధర కంటే అదనంగా వసూలు చేస్తూ, బిల్ ఇవ్వకుండా మొండిగా ప్రవర్తిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ తీసుకునే సమయంలో రశీదు కోరిన వినియోగదారులపై హెచ్ పి గ్యాస్ యాజమాన్యం దురుసుగా ప్రవర్తించిందని సమాచారం.ఈ నేపథ్యంలో సివిల్ సప్లై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని వాపోయారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.


# జిహెచ్ఎంసి పిఆర్ఓగా దశరథం బాధ్యతల స్వీకరణ




**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పిఆర్ఓ గా మామిండ్ల దశరథం సోమవారం బాధ్యతలు స్వీకరించారు.అంతకుముందు ఆయన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆర్ వి కర్ణణ్ ను ప్రజా సంబంధాల అధికారి మహమ్మద్ ముర్తుజా తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.సమాచార,పౌర సంబంధాల శాఖ హెడ్ ఆఫీస్ లో అసిస్టెంట్ డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మామిండ్ల దశరథం ను ఇటీవలే జిహెచ్ఎంసి పిఆర్ఓ గా డిప్యూటేషన్ పై నియమిస్తూ ఆ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కామారెడ్డి, జగిత్యాల, సిరిసిల్ల, సిద్దిపేట, కరీంనగర్ జిల్లా పౌర సంబంధాల అధికారి గా, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ పిఆర్ఓ గా , గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పిఆర్ఓ గా విధులు నిర్వర్తించారు.

# మళ్లీ సింగపూర్ ఎంట్రీ

## – పెట్టుబడుల వేటలో అసలైన ఆయుధాన్ని తీసిన చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** చంద్రబాబు–సింగపూర్ ఈ రెండు పదాలకు విడదీయరాని సంబంధం ఉంది. అత్యంత వేగవంతమైన అభివృద్ధి సాధించిన సింగపూర్ అంటే సంస్కరణాభిలాషి అయిన చంద్రబాబుకు ప్రేమ ఎక్కువ. అందుకే ఆయన ఎప్పుడూ అభివృద్ధి విషయంలో సింగపూర్‌ను కోట్ చేస్తూ ఉంటారు. ఏపీ సీఎం చంద్రబాబు ఇప్పుడు మరోసారి సింగపూర్ పర్యటనకు వెళ్లనున్నారు. నాలుగోసారి సీఎం గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా ఆయన సింగపూర్ వెళుతున్నారు. జూలై 26 నుంచి 30 వతేదీ వరకూ ఐదు రోజుల పాటు ఈ యాత్ర సాగనుంది.

### పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా చంద్రబాబు పర్యటన ఉంటుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పట్టణ ప్రణాళిక, నగరాల సుందరీకరణ, ఓడరేవుల అభివృద్ధి, లాజిస్టిక్, మౌలిక సదుపాయాల కల్పన వంటి విషయాల్లో ఆ దేశ సహకారం తీసుకోవడానికి ఉన్న అవకాశాలపై అక్కడి రాజకీయ, వాణిజ్య, సాంస్కృతిక ప్రతినిధులతో చంద్రబాబు బృందం సమమావేశం అవుతుందని ప్రభుత్వ ఉత్తర్వుల్లో తెలిపారు. చంద్రబాబు వెంట మంత్రులు లోకేష్, నారాయణ, టీజీ భరత్, ఐటీ కార్యదర్శి కాటమనేని భాస్కర్, పరిశ్రమల కార్యదర్శి యువరాజ్, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు తదితరులు వెళ్లనున్నారు.

### సింగపూర్ మళ్లీ వస్తుందా.?

2014లో రాష్ట్రం ఏర్పాటు అయ్యాక నవ్యాంధ్ర రాజధాని అమరావతికి ప్రణాళికలు వేసింది సింగపూర్. అమరావతి మాస్టర్‌ప్లాన్ రూపొందించింది కూడా వాళ్లే. చంద్రబాబు అప్పటి సింగపూర్ ప్రభుత్వంతో మంచి సంబంధాలు నెరిపారు. వారి సహకారంతో అమరావతికి మాస్టర్‌ప్లాన్ రూపకల్పన జరిగింది. సింగపూర్ చాలా ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం వహించింది. అమరావతి స్టార్టప్ ఏరియా డవలెప్‌మెంట్ కోసం సింగపూర్ కన్సార్టియంతో ఒప్పందం చేసుకున్నారు. అసెండాస్ సింగ్‌బ్రిడ్జ్–సెంబ్‌కార్ప్ సంస్థల భాగస్వమ్యంతో ఏర్పాటైన సింగపూర్ కన్సార్టియంతో ఏపీసీఆర్డీఏ 2017, మేలో ఒప్పందం చేసుకుంది. ఈ రెండూ కలిపి ఓ జాయింట్ వెంచర్– జెవీ (సింగపూర్ అమరావతి ఇన్వెస్ట్మెంట్ హోల్డింగ్స్) ను ఏర్పాటు చేశాయి. ఈ జెవీకి 1691 ఎకరాలు, (6.84 చ.కి) భూమిని అప్పగించారు. అమరావతి ప్రాజెక్టును వేగవంతం చేయడం అమరావతికి అవసరమైన టెక్నాలజీలకు సంబంధించిన స్టార్టప్‌లను అక్కడకి రప్పించడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యం. మూడు దశల్లో 15 ఏళ్లలో ప్రాజెక్టును పూర్తి చేయాలనుకున్నారు. ఆ తర్వాత అది ఆగిపోయింది. చంద్రబాబు పర్యటనతో మళ్లీ సింపూర్ ఏపీలోకి ఎంటర్ కాబోతోందా అన్న చర్చ మొదలైంది.

### సింగపూర్‌ను పంపేసిన జగన్ ప్రభుత్వం

2019లో చంద్రబాబు ప్రభుత్వం అధికారం కోల్పోయి జగన్ అధికారంలోకి వచ్చారు. ఆ ప్రభుత్వం ప్రాధాన్యతలు వేరే లాగా ఉండటంతో సింగపూర్ ప్రాజెక్టు అటకెక్కింది. అధికారంలోకి వచ్చిన కొన్ని నెలలకే అంటే 2019 నవంబర్‌లో కన్సార్టియంతో ఒప్పందాన్ని జగన్ ప్రభుత్వం రద్దు చేసుకుంది. కన్సార్టియంను ఎంపిక చేసే విషయంలో నిబంధనలు పాటించలేదని ఈ ప్రాజెక్టు దురుద్దేశపూర్వకంగా ప్రపోజ్ చేశారని చెబుతూ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నారు. దాంతో ఏపీకి సింగపూర్ లింక్ తెగిపోయింది.

### పాత బంధానికి మళ్లీ బాటలు

2024లో చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యారు. తిరుగులేని మెజార్టీ రావడం మాత్రమే కాదు కేంద్రంలోనూ బలంగా తయారయ్యారు. ఈ అదునుతో ఆయన మళ్లీ సింగపూర్‌తో సంబంధాలను మెరుగుపరిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. చంద్రబాబు సీఎం ఏడాది దాటినా ఒక్క దావోస్ మినహా ఆయన ఎలాంటి అధికారిక విదేశీ పర్యటనలు చేయలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో ముందు దానిని చక్కబెట్టేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అమరావతికి వివిధ చానెల్స్ ద్వారా 33వేల కోట్ల రూపాయలు ఇప్పటికే సమీకరించారు.

ఆగిపోయిన పనులన్నీ ప్రారంభమయ్యాయి. అమరావతి పెట్టుబడుల విషయంలో సింగపూర్‌తో బంధంపై అప్పట్లో ఆరోపణలు రావడంతో ఇప్పుడు మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. సింగపూర్ విషయంలో తొందరపడకుండా ముందు ప్రభుత్వం భవనాలు పూర్తిచేయడం, ఇతర పెట్టుబడులను తీసుకురావడంపై దృష్టి సారించారు. ఈ ఏడాదిలో పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలు రావడం, అమరావతి అవుటర్ రింగ్‌రోడ్ సాధించడం, రైల్వే ప్రాజెక్టుకు నిధులు రాబట్టడం, క్వాంటమ్ వ్యాలీకి పునాది వేయడం జరిగింది. ఇవన్నీ చేసి ఇప్పుడు సింగపూర్ బయలు దేరుతున్నారు. అమరావతి విషయంలో పక్కా ప్లానింగ్‌తో వెళుతున్న ఆయన ఇప్పుడు మళ్లీ సింగపూర్ అనే తన ట్రంప్‌కార్డును బయటకు తీశారు. సింగపూర్ నుంచి ఏం తెస్తారు.? ఏం జరగబోతోంది అన్నది ప్రస్తుతానికి సస్పెన్స్‌గానే ఉంది. పాత ఒప్పందాన్ని పునరుద్ధరిస్తారా.? లేక అంతకు మించి సర్‌ప్రైజ్ ఏమైనా ఇస్తారేమో చూడాలి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588